నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

బుధవారం
5 ఫిబ్రవరి
2025
పేజీలు 8


గుంటూరు
పల్నాడు

# వార్ వన్ సైడేనా..!.

ఏపీలో మండలి ఎన్నికల రాజకీయం ఆసక్తికరంగా మారింది. గతంలో ఎన్నడూ లేనట్లు పట్టభద్ర ఎమ్మెల్సీ ఎన్నికలను అధికార పార్టీ ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. నాలుగు నెలల క్రితమే అభ్యర్థులను ప్రకటించింది. అభ్యర్థుల గెలుపు బాధ్యతను ఆయా జిల్లా మంత్రులు,ఎమ్మెల్యేలు, ఎంపీ లకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెదేపా అధిష్టాన వర్గంఅప్పగించింది. ఇప్పటికే రెండు మూడు దపాలుగా పార్టీ సమావేశం ఏర్పాటు చేసి నేతలకు దిశ నిర్దేశం చేసింది. అంతేకాకుండా ఓటర్ల చేరికనూ పర్యవేక్షించడంతోపాటు ఏ మాత్రం ఏమరపాటు వద్దని నేతలను నిరంతరం అప్రమత్తం చేస్తూనే ఉంది. గతంలో ఏమరపాటు వ్యవహరించిన వైకాపా పరిస్థితి ఏమైందో కూడా పార్టీ నేతలు వివరించారు. సాక్ష్యాత్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా ఈ ఎన్నికలపై ఫోకస్ చేశారంటే కూటమి మిగతా 3వ పేజీలో

- బరిలో ఇండిపెండెంట్లు, వామపక్షాల అభ్యర్థులు
- ఆలపాటి విజయాలు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిందే
- ఓటింగ్, పోలింగ్ శాతం తగ్గినా సీరియస్ అంటున్న సీఎం
- కొందరు సహకరించడం లేదని ఆలపాటి సీఎంకి ఫిర్యాదు
- ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కూటమి సర్కార్
- వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్న ఆలపాటి
- ఇప్పటికే తొలి విడత ప్రచారం పూర్తి





ఏపీలో రెండు పట్టభద్రుల ఎన్నిక లాంఛనమేనా? అసెంబ్లీ ఎన్నికల జోరుతో ఈ ఎన్నికల్లోనూ విక్టరీ సాధిస్తామని.. వార్ వన్ సైడేనని అధికార కూటమి ధీమా వ్యక్తం చేస్తోంది. ఫిబ్రవరి 27వ తేదీ ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి. కృష్ణ, గుంటూరు పట్టభద్రులు ల నియోజకవర్గ నుంచి సీనియర్ తెలుగుదేశం నాయకుడు, మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కూటమి అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిచారు. మూడు నెలల క్రితమే ఆయన అభ్యర్థిత్వాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఇప్పటికే కృష్ణ, ఉమ్మడి గుంటూరు జిల్లా తెలుగుదేశం పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ద్వితీయ శ్రేణి నాయకులకు, పార్టీ కార్యకర్తలకు సీఎం దిశా నిర్దేశం చేశారు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువతకు కూటమి అభ్యర్థిగా బరిలో ఉన్న ఆలపాటిని గెలిపించాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ ఎన్నికల బరి.నుంచి వైసిపి తప్పుకుంటున్నట్లు ఇప్పటికే ఆ పార్టీ అధినేత మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి ప్రకటించారు. ఇలాంటి తరుణంలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో వార్.వన్ సైడ్ అవుతుందని తెదేపా నేతలు భావిస్తున్నారు. ఇదిలా ఉండగా పోటీలో దిగిన ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఇప్పటికీ రెండు ఉమ్మడి జిల్లాలోని తెదేపా ఎమ్మెల్యేలు, మంత్రులను కలిసి ప్రచారం చేస్తున్నారు. ఆయన ఏ ఒక్క అవకాశాన్ని వదులుకోవటం లేదు. ఎన్నికల్లో ఎలా వ్యవహరించారు బాగా తెలిసిన వ్యూహకర్తగా ఆలపాటికి మంచి గుర్తింపు. ఇప్పుడున్న పరిస్థితిని బట్టి పరిశీలిస్తే ఆయన తెలుపు నల్లేరు మీద నడకే అని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. అయినప్పటికీ వ్యూహాత్మకంగా ఎన్నికల్లో వ్యవహరించాలని, అందరూ కలిసి పనిచేయాలని సీఎం చంద్రబాబు నాయుడు ఇప్పటికే పార్టీ నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ఇలా ఉండగా కొంతమంది నేతలు కలిసి రావడం లేదని సీఎం చంద్రబాబు దృష్టికి ఆలపాటి తెచ్చినట్లు తెలిసింది. ఏ నియోజకవర్గంలో మెజార్టీ తగ్గిన, ఓటింగ్ శాతం తగ్గినా సీరియస్ గా వ్యవహరిస్తానని, నాయకుడు ఎంతటి వాడైనా సహించేది లేదంటూ సీఎం చంద్రబాబు హెచ్చరికలు జారీ చేశారు.

– గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో






## పరిశ్రమలు, భూయజమానుల్ని బెదిరిస్తే కఠిన చర్యలు

**వినుకొండ స్థిరాస్తి వ్యాపారులు, బిల్డర్లతో చీఫ్ విప్ జీవీ సమావేశం**

**వినుకొండ మేజర్ న్యూస్ :** పరిశ్రమలు, భూయజమానుల్ని బెదిరించే రోజులు కూటమి ప్రభుత్వం వచ్చాక చెల్లిపోయాయి అన్నారు చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. కియా పరిశ్రమ లాంటి వాటికి వెళ్లి తమకు లంచాలు ఇవ్వమని అడిగితే వైసీపీ పాలనలో నడుస్తుందేమో గానీ తెదేపా పాలనలో నడవదని సీఎం చంద్రబాబు చాలా స్పష్టంగా చెప్పారన్నారు. భవిష్యత్‌లో వినుకొండ మహా నగరంగా అభివృద్ధి చెందుతుందని.. ఇక్కడ స్థిరాస్తి రంగానికి పూర్తి సహకారం ఉంటుందని భరోసా ఇచ్చారు. అయితే రియల్టర్లు మాత్రం డీటీసీపీ, మున్సిపల్ అనుమతి పొందిన లేఅవుట్ల ప్లాట్లనే విక్రయించాలని స్పష్టం చేశారు. స్థిరాస్తి వ్యాపారులు, బిల్డర్ల సమస్యల పరిష్కారానికి తప్పనిసరిగా కృషి చేస్తానని తెలిపారు. మంగళవారం వినుకొండలోని తన కార్యాలయంలో పట్టణానికి చెందిన స్థిరాస్తి వ్యాపారులు, భవన నిర్మాణ రంగ ప్రతినిధులతో చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు సమావేశం నిర్వహించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంచర్లకు అవసరమైన లింక్‌రోడ్లు ఏమైనా ఇబ్బంది ఉంటే పరిష్కరిస్తామని చెప్పారు. లేఅవుట్ల అనుమతులకు అధికారులు ఎవరైనా లంచాలు అడిగితే తాటతీస్తామని హెచ్చరించారు. వివాదాలు లేని భూములు మాత్రమే కొని లేఅవుట్లు వేయాలని స్థిరాస్తి వ్యాపారులకు, నాణ్యమైన నిర్మాణాలు చేపట్టాలని బిల్డర్లకు సూచించారు. 10-20 ఏళ్ల నుంచి వినుకొండ శరవేగంగా అభివృద్ధి చెందుతుందని, ఇక్కడ స్థిరాస్తి రంగం పెరిగేదే కానీ తగ్గేది కాదన్నారు. రిజిస్ట్రేషన్ విలువ ఎక్కువ ఉంటే లిఖితపూర్వకంగా ఇవ్వాలని, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వానికి సిఫార్సు చేయమని చెబుతానన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల దగ్గర రహదారి కావాలని కోరారని, రోడ్డు వేయడానికి అక్కడ ప్రభుత్వ భూమి ఉందా, కళాశాలకు ఇబ్బంది లేకుండా ఎలా చేయొచ్చో పరిశీలిస్తామన్నారు. ల్యాండ్ కన్వర్షన్ త్వరితగతిన చేసేవిధంగా తహసీల్దార్, రెవెన్యూ అధికారులతో మిగతా 3వ పేజీలో




## పంట భీమాపై లోక్ సభలో
# గళం విప్పిన ఎంపీ లావు శ్రీకృష్ణ

**ప్రతి పంటకూ, ప్రతి ఎకరాకూ బీమా వర్తింపజేయాలి**
**బీమా కంపెనీల సంఖ్యను పెంచాలి**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

రైతుల పంట బీమాను త్వరిత గతిన అందజేయడానికి బీమా కంపెనీల సంఖ్యను పెంచాలని, బీమా పరిధిలోకి మరిన్ని పంటలను చేర్చాలని మంగళవారం లోక్ సభలో ప్రశ్నోత్తరాల సమయంలో కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ను టిడిపి ఫ్లోర్ లీడర్, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు కోరారు. రైతు పండించే ప్రతి పంటకూ, ప్రతి ఎకరాకూ బీమా వర్తింపజేయాలని కూడా ఆయన కోరారు. తను పల్నాడు ప్రాంతంకు చెందిన వాడినని తన ప్రశ్నను ప్రారంభించిన ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు " ...రైతులు, వ్యవసాయం... దేశ ప్రగతికి వెన్నెముఖ...ప్రపంచానికే భారతదేశం మిగతా 3వ పేజీలో

## విజ్ఞాన్స్ విద్యార్థినికి తైక్వాండోలో జాతీయస్థాయి బంగారు పతకం



**చేబ్రోలు, మేజర్ న్యూస్:** చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ విద్యార్థినికి తైక్వాండోలో జాతీయస్థాయి బంగారు పతకం సాధించిందని వర్సిటీ వైస్ చాన్స్లర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో వైస్ చాన్స్లర్ మాట్లాడుతూ తమ యూనివర్సిటీలో రెండో సంవత్సరం సీఎస్ఈ చదువుతున్న ఆర్.కళా జ్యోత్స్న అనే విద్యార్థిని ఇటీవల తైక్వాండో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో హైదరాబాద్లోని తెలంగాణ స్టేట్ తైక్వాండో అసోసియేషన్ నిర్వహించిన 40వ జాతీయ సీనియర్ తైక్వాండో చాంపియన్షిప్ 2024-25లో బంగారు పతకం సాధించిందని వెల్లడించారు. తమ విద్యార్థిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరుపున అండర్ 67 కేజీల సీనియర్ ఉమెన్ కేటగిరీలో పాల్గొని బంగారు పతకం కైవసం చేసుకుందని తెలియజేసారు. ఫైనల్లో కర్ణాటక రాష్ట్రం తరుపున పాల్గొన్న విద్యార్థిని మీద మొదటి రౌండ్లో 5%-%0, రెండో రౌండ్లో 8%-%3 తేడాతో ఘన విజయం సాధించిందని పేర్కొన్నారు. బంగారు పతకం సాధించిన ఆర్.కళా జోత్స్నను విజ్ఞాన్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, సీఈవో డాక్టర్ మేఘన కూరపాటి (ఎమ్మెస్, ఎఫ్.పీ.ఓ.ఎస్), వైస్ చాన్స్లర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, ఫిజికల్ డైరెక్టర్లు, కోచ్లు, విద్యార్థులు అభినందించారు.

## గుంటూరు జిల్లాను గంజాయి రహిత జిల్లాగా మార్చేందుకు కృషి : ఎస్ పి. ఎస్. సతీష్ కుమార్




**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** గుంటూరు జిల్లాను గంజాయి రహిత జిల్లాగా మార్చే దిశగా ముందుకు వెళుతున్నట్లు జిల్లా ఎస్పీఎస్ .సతీష్ కుమార్ అన్నారు. దుగ్గిరాల పోలీస్ స్టేషన్ ను మంగళవారం జిల్లా ఎస్పీఎస్ సతీష్ కుమార్ సందర్శించి రికార్డులను పరిశీలించి. సంతృప్తిని వ్యక్తం చేశారు .తదుపరి గ్రామంలో ఏర్పాటు చేసిన సిసి కెమెరాలను పరిశీలించారు .అనంతరం స్టేషన్లో రికార్డులను ,ట్రాఫిక్ విషయం పైన ,క్రైమ్స్, రౌడీషీట్స్ ,ముఖ్యమైన గ్రామాలు తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు .తదనంతరం విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో ఈనెల 31 లోపు 5వేల సిసి కెమెరా లు ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు ఎస్పీ సతీష్ కుమార్ అన్నారు. ఇప్పటివరకు 1300 వరకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు .సైబర్ క్రైమ్ మహిళ మీకోసం వంటివి ప్రవేశపెట్టడం జరిగిందని, జిల్లాలో శాంతి భద్రతలను కాపాడేందుకు గట్టి చర్యలు తీసుకుంటున్నామన్నారు .యువత చెడు వ్యసనాల బారిన పడకుండా కళాశాలలోను ,పాఠశాలల విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. జిల్లాను గంజాయి రహిత జిల్లాగా మార్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. జిల్లాలో పోలీసు సిబ్బంది కొరత న. తీర్చేందుకు పోలీస్ రిక్రూట్మెంట్ జరిగిందని. చెప్పారు. జిల్లా ఎస్పీ వెంట సి ఐ. యార్లగడ్డ శ్రీనివాసరావు, ఎస్సై వెంకట రవి సిబ్బంది పాల్గొన్నారు.

## అన్న క్యాంటీన్లో ఆహారం కొరత లేకుండా చర్యలు తీసుకోవాలి

**నగరి కమిషనర్ పులి శ్రీనివాసులు**

**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్**



అన్న క్యాంటీన్లకు వచ్చిన వారికి ఆహారం అందలేదని ఫిర్యాదులు రాకుండా, డిమాండ్ కు తగిన విధంగా సరఫరా జరిగేలా అక్షయపాత్ర సిబ్బంది అందించాలని గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం మిర్చి యార్డ్ దగ్గరలోని అన్న క్యాంటీన్ ని జిఎంసి ఇంజినీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించి సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గుంటూరు నగరంలో అన్న క్యాంటీన్లకు పేద ప్రజల నుండి అనూహ్య స్పందన వస్తుందన్నారు. నగరంలోని 7 క్యాంటీన్ల ద్వారా ప్రతిరోజు పూటకు రూ.5 కే ఆహారం తింటున్నారన్నారు. క్యాంటీన్లకు వస్తున్న పేదవారికి ఎవ్వరికీ ఆహారం అందలేదని ఫిర్యాదు రాకూడదని, అందుకు తగిన విధంగా ఆహారం సరఫరా జరిగేలా అక్షయపాత్ర సిబ్బంది అందించాలన్నారు. క్యాంటీన్ లో అందించే త్రాగునీటి విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతి క్యాంటీన్ లో నిర్దేశిత సమయంలో ఆహారం అందించాలని, అక్షయపాత్ర సిబ్బంది, జిఎంసి అధికారులు సమన్వయం చేసుకోవాలన్నారు. క్యాంటీన్ లో క్యూ ఆర్ కోడ్ బోర్డ్ లు కనిపించేలా ఏర్పాటు చేయాలని, ప్రజలు తమ అభిప్రాయాలను క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేయడం ద్వారా తెలియచేయవ చ్చన్నారు.

## గుంటూరు పశ్చిమ అభివృద్ధికి సహకరించండి : మంత్రి లోకేష్ కోరిన ఎమ్మెల్యే మాధవి



**గుంటూరు, మేజర్ న్యూస్ :** గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో అసంపూర్తిగా నిలిచిపోయిన పనులకు నిధులు కేటాయించి నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పాటునందించాలని మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ ను ఎమ్మెల్యే గళ్ళా మాధవి కోరారు. మంగళవారం ఉండవల్లిలోని ఆయన నివాసములో కలిసి నియోజకవర్గ అభివృద్ధికి సంబందించిన పలు అభివృద్ధి పనులను వినతిపత్రం రూపంలో ఆయన దృష్టికి తీసుకొని వెళ్ళారు. ఈ సందర్భంగా "మీతోనే నేను – మీవెంటే నేను" అంటూ నిత్యం ప్రజలకు, పార్టీ శ్రేణులకు అండగా ఉంటూ, నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే గళ్ళా మాధవి చేస్తున్న కృషిని, ఆమె పనితీరును నారా లోకేష్ ప్రశంసించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనులకు నిధులను కేటాయించాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి మంత్రి నారా లోకేష్ ను కోరారు. ప్రధానంగా రాజధాని అమరావతిలో భాగమయిన గుంటూరులో డ్రైనేజి వ్యవస్థ లోపం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, వర్షాకాలం వస్తే ప్రజల కష్టాలు వర్ణనాతీతం అని, గతంలో టిడిపి హయంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ వ్యవస్థకు శ్రీకారం చుట్టామని అని, వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత దానిని నిర్లక్ష్యం చేసి మిగిలిన పనులను వదిలి వేసిందని, కాబట్టి మిగిలిపోయిన అండర్ గ్రౌండ్ డ్రైనేజి పనులను పూర్తి చేయటానికి అవసరమయిన నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే కోరారు. అదేవిధంగా 2018లో గుంటూరు మిర్చి యార్డ్ ఎదురు బిసి భవన్ నిర్మాణానికి టిడిపి ప్రభుత్వం స్థలం కేటాయించినదని, వైకాపా ఆ పనులను ప్రారంభించకుండా కక్షపూరితంగా వ్యవహరించిందని, వెంటనే ఈ పనులను ప్రారంభించటానికి అవసరమయిన నిధులు కేటాయించాలని, అదేవిధంగా బృందావన్ గార్డెన్స్ లోని నార్ల వెంకటేశ్వర ఆడిటోరియం , ఏసి కళాశాల ఎదురు ఉన్న అంబేద్కర్ భవన్ పనులను గత వైసిపి ప్రభుత్వం గాలికి వదిలివేయటం వలన పనులు నిలిచిపోయాయని, కాబట్టి వెంటనే అవసరమయిన నిధులు కేటాయించి, పనులు ప్రారంభించేలా చూడాలని మంత్రి నారా లోకేష్ ను ఎమ్మెల్యే గళ్ళా మాధవి కోరారు. వీటన్నిటిని పరిశీలించిన నారా లోకేష్ సానుకూలంగా స్పందించి, తప్పకుండా నియోజకవర్గ అభివృద్ధి కోసం తాను అండగా ఉంటానని నారా లోకేష్ ఎమ్మెల్యే గళ్ళా మాధవికి హామీనిచ్చారు. అనంతరం నిన్న గుంటూరు నగర పాలక సంస్థలో జరిగిన స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో ఘన విజయము సాధించటంలో కేంద్రమంత్రి పెమ్మసాని నేతృత్వంలో ఎమ్మెల్యేలు, ఎన్డీయే కూటమి నేతలు చేసిన కృషిని లోకేష్ అభినందించారు. ఇదే స్ఫూర్తితో త్వరలో జరగనున్న గ్రాడ్యుయేట్ ఎన్నికలలో కూడా ఘన విజయం సాధించేలా ప్రణాళికతో ముందుకు వెళ్ళాలని మంత్రి నారా లోకేష్ ఎమ్మెల్యే గళ్ళా మాధవికి సూచించారు.

## రసాయన శాస్త్రంలో జాతీయ సదస్సు బ్రోచర్ ఆవిష్కరణ

**ఏ ఎన్ యు / పెదకాకాని మేజర్ న్యూస్ :** ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం లోని రసాయన శాస్త్రం (కెమిస్ట్రీ) విభాగం ఆధ్వర్యంలో యూజీసీ సహకారంతో రెండు రోజుల జాతీయ సదస్సును నిర్వహిస్తున్నట్లు సదస్సు డైరెక్టర్ ఆచార్య ఎం. సుబ్బారావు తెలిపారు. రీసెంట్ అడ్వాన్సెస్ ఇన్ కెమికల్ సైన్స్ ఫర్ సస్టైనబుల్ డెవలప్మెంట్ అనే అంశంపై మార్చి3, 4తేదీలలో సదస్సును నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం సదస్సు బ్రోచర్ను వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. గంగాధర రావు, రెక్టార్ ఆచార్య కే. రత్న షీలా మణి, రిజిస్ట్రార్ ఆచార్య జి. సింహాచలంలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ సదస్సుకు పరిశోధన పత్రాలు పంపాలని కోరారు. కార్యక్రమంలో దూరవిద్య కేంద్రం డైరెక్టర్ ఆచార్య వి. వెంకటేశ్వర్లు, ఓ ఎస్ డి ఆచార్య ఆర్ వి ఎస్ ఎస్ ఎన్ రవికుమార్, సదస్సు కన్వీనర్ ఆచార్య డి. రామచంద్రన్, విభాగం అధ్యాపకులు డాక్టర్ బాలమురళీ కృష్ణ, డాక్టర్ భరత్, డాక్టర్ చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.



## కూలటానికి సిద్ధంగా ఉన్న విద్యుత్ స్తంభాలు : ఆదిమూలం గురుస్వామి



**చిలకలూరిపేట మేజర్ న్యూస్ :** పట్టణంలోని ఎన్టీయార్ కాలనీ ప్రత్తిపాటి పుల్లారావు బైపాస్ మార్గంలో మెయిన్ మురుగు కాలువ ప్రక్కన ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాలు కూలటానికి సిద్ధంగా ఉన్నాయని, వెంటనే వీటికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని మంగళవారం పల్నాడు ఓబీసీ జిల్లా కార్యదర్శి ఆదిమూలం గురుస్వామి కోరారు. ఇప్పటికే స్తంభాలు బాగా ఒరిగిపోయి ఉన్నాయన్నారు. గతంలో కురిసిన వర్షాల వల్ల మట్టి కొట్టుకుపోయిందని, వాటి పునాదులు బలంగా లేవన్నారు. ఏ క్షణంలోనైనా కూలవొచ్చన్నారు. విద్యుత్ శాఖ అధికారులకు తెలిపినా పట్టించుకోవడం లేదని గురుస్వామి తెలిపారు. ప్రమాదం జరగకముందే దీనిపై చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆయన కోరారు.

## బాల్య వివాహాలను వ్యతిరేకించాలి : కృష్ణకుమారి



**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ :** ఈ సమాజంలో బాల్య వివాహాలను వ్యతిరేకించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కానూరి కృష్ణకుమారి అన్నారు. మంగళవారం పిడుగురాళ్ల పట్టణంలోని ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల నందు హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాల్య వివాహాల నియంత్రణపై అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఆమెతోపాటు హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ పల్నాడు జిల్లా అధ్యక్షురాలు షేక్ నూర్జహాన్, హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు షేక్ కరీముల్లా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కృష్ణకుమారి మాట్లాడుతూ.. సమాజంలో నేడు జరుగుతున్నటువంటి బాల్య వివాహాలను అరికట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆమె అన్నారు. బాల్య వివాహాలను అరికట్టే దశలో ఎదురయ్యే సమస్యలను స్థానిక పోలీస్, రెవెన్యూ, ఐసిడిఎస్, ఆరోగ్య శాఖ సిబ్బంది కి తెలియపరచి వారి సహాయం పొందవచ్చునని ఆమె తెలిపారు. షేక్ కరీముల్లా మాట్లాడుతూ బాలికలకు కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో సదుపాయాలు కల్పిస్తుందని, రాబోయే పదో తరగతి పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలని, పాఠశాలకు మంచి పేరు తేవాలని ఆయన విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మరో ముఖ్యఅతిథి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ పల్నాడు జిల్లా అధ్యక్షురాలు షేక్ నూర్జహాన్ మాట్లాడుతూ పాఠశాలలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా పాఠశాలలో మెనూ సక్రమంగా ఇస్తున్నారా లేదా అని బాలికలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ప్రతినిధులతో పాటు పాఠశాల ప్రిన్సిపాల్ వనజ, ఏఎన్ఎం ఉష , పలువురు ఉపాధ్యాయురాళ్ళు పాల్గొన్నారు.

## రెండు బైకులు ఢీకొని ఇద్దరికి గాయాలు



**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ :** ఈరోజు సాయంత్రం పిడుగు రాళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకట్రావు, దాచేపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసరావు పేట ఎస్పీ కార్యాల యానికి వెళుతున్న సమయంలో నరసరావుపేట మండలం శాంతినగర్ సమీపంలో రోడ్డుపై రెండు బైకులు ఒకదానికి ఒకటి ఢీకొట్టుకొని వాటిపై ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులు తీవ్రమైన గాయాలతో రోడ్డుపై పడి ఉండుట గమనించి సర్కిల్ సర్కిల్ ఇన్స్పెక్టర్లు వెంటనే స్పందించి వాహనం దిగి వారిద్దరిని వెంటనే నరసరావుపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## నిత్యావసరాలనుసక్రమంగాఅందించండి

**ముప్పాళ్ళ, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం పేద వర్గాలకు అందిస్తున్న నిత్యావసర సరుకులను సక్ర మంగా అందించాలని తహసీల్దార్ భవాని శంకర్ పేర్కొన్నారు మంగళవారం మండల పరిధిలోని ఇరుకుపాలెం గ్రామంలో చౌక దుకాణాల ఆధ్వర్యంలో నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన లబ్ధిదారులతో మాట్లాడారు ప్రతినెల సక్రమంగా సరుకులు అందుతున్నాయా లేదా అడిగి తెలుసుకున్నారు. లోపాలుంటే తహసీల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేయాలని వారికి తెలియజేశారు.

**రీ సర్వే పరిశీలన.**

మండలంలోని నార్నెపాడు గ్రామములో జరుగుచున్న రీసర్వే తహసీల్దార్ యం భవాని శంకర్ పరిశీలించారు. రీ సర్వేను సమగ్రంగా నిర్వహించాలని స్థానిక సిబ్బందికి ఆయన సూచించారు.

# యూత్ ఫర్ మై భారత్ శిబిరంలో పాల్గొన్న వివిఐటి విద్యార్థులు

**పెదకాకాని మేజర్ న్యూస్ :** నేషనల్ స్వయం సేవక్ (ఎన్.ఎస్.ఎస్ ) ఆధ్వర్యంలో అస్సాంలోని అస్సాం అగ్రికల్చరలయూనివర్సిటీ నందు జనవరి 21 నుండి 27 వరకూ నిర్వహించిన జాతి సమగ్రతా శిబిరం " యూత్ ఫర్ మై భారత్ " నకు వివిఐటి కళాశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు హాజరయ్యారని వివిఐటి కళాశాల ఛైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ తెలిపారు.యువతను శక్తివంతం చేయడానికి మరియు దేశ నిర్మాణ కార్యకలాపాలలో నిమగ్నం చేయడానికి భారత ప్రభుత్వం ప్రారంభించిన మేరా యువ భారత్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఈ శిబిరానికి దేశవ్యాప్తంగా 16 రాష్ట్రాలనుండి 200 మంది ఎన్.ఎస్.ఎస్ విద్యార్థులను ఎంపిక కాగా, కేవలం వివిఐటి



కళాశాల నుండి ఈసి ఈ విభాగానికి చెందిన బి.వి. అజయ్ కుమార్. సి. ఎస్. ఈ విభాగానికి చెందిన సిహెచ్, జీవన ఎంపిక కావడం విశేషం అని వివరించారు. కళాశాల ఎన్.ఎస్. ఎస్ బృందం ద్వారా గ్రామాలలో ప్రత్యేక శిబిరాలు, సార్వత్రిక ఎన్నికల సమయంలో ఓటరు అవగాహనా సదస్సులు. పలు సామాజిక సేవా కార్యక్రమాలలో పాల్గొన్న తీరును పరిగణలోనికి తీసుకుని ఈ విద్యార్థులు ఎంపిక చేయబడ్డారని తెలిపారు. శిబిరంలో విద్యార్థులు సమైక్యతా , నాయకత్వ లక్షణాలు, దేశభక్తి అంశాలపై చర్చలు, సామూహిక కార్యక్రమాలలో పాల్గొన్నారని తెలిపారు. ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాలనుండి పాల్గొన్న 10 మంది విద్యార్థులతో కలిసి తెలుగు సంస్కృతిని ప్రతిభింబించేలా కొలాటం, కూచిపూడి నృత్యం, రంగవల్లులను ఈ శిబిరంలో ప్రదర్శించారని తెలిపారు. అనంతరం అజయ్ కుమార్. జీవనలను ఛైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్, వైస్ ఛైర్మన్ వాసిరెడ్డి మహదేవ్, ప్రిన్సిపల్ డా.వై. మల్లికార్జున రెడ్డి అకడమిక్ డీన్ డా. కె.గిరిబాబు, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. ఐ.ఎల్.కె భక్తసింగ్ అభినందించారు.

# సుబ్రహ్మణ్యపురంలో కొలువుతీరనున్న శ్రీ సర్వహితేశ్వర స్వామి

**తెనాలి, మేజర్ న్యూస్ :** ఆధ్యాత్మిక చింతనకు కేంద్రమైన తెనాలి ప్రాంతంలో భక్తులే స్వయముగా అభిషేకములు నిర్వహించుకునేందుకు వీలుగా శ్రీ బాలాంబికా సమేత శ్రీ సర్వహితేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి సమాయత్తమవుతున్నట్లు మహా విద్యాపీఠం కార్యవర్గం పేర్కొన్నారు. మండలంలోని పెదరావూరు శివారు సుబ్రహ్మణ్యేశ్వరపురంలో వేంచేసియున్న శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయానికి ప్రక్కనే, నూతనంగా శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి మహా స్వామి వారి దివ్య అనుగ్రహంతో ఈ నెల 10వ తేదీన నూతన శివాలయ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించనున్నట్లు మహావిద్యాపీఠం ముఖ్యులు చింతపల్లి సుబ్రహ్మణ్యేశ్వర శర్మ పేర్కొన్నారు. మంగళవారం శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారి సన్నిధానంలో ఏర్పాటు చేసిన మీడియా



సమావేశంలో సుబ్రహ్మణ్య శర్మ మాట్లాడుతూ ఐదు సంవత్సరముల క్రితం శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారి ఆలయాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. అదేవిధంగా స్వామి అనుగ్రహంతో ఈ నెల 10వ తేదీ ఉదయం 11 గంటల 32 నిమిషాలకు, శ్రీ లక్ష్మీ గణపతి శ్రీ బాలాంబికా సమేత శ్రీ సర్వహితేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు ఆస్తికులు అందరూ దేవాలయ నిర్మాణంలో తమకు తోచిన విధంగా భాగస్వాములు కావాలని కోరారు. శ్రీ సర్వహితేశ్వర స్వామి ఆలయ విశిష్టతను వివరిస్తూ, శివాలయాల్లో అర్చకులు మాత్రమే అభిషేకములు నిర్వహిస్తారని, నూతనముగా నిర్మించనున్న శ్రీ సర్వహితేశ్వర స్వామి సన్నిధానంలో భక్తులే స్వయముగా స్వామికి అభిషేకములు నిర్వహించుకునే సదవకాశం ఉంటుందన్నారు. ఈ సమావేశంలో శుభలగ్న పత్రికలను ఆవిష్కరించారు కార్యక్రమంలో పాలడుగు లక్ష్మణరావు సిహెచ్ లక్ష్మీనరసింహమూర్తి శుభం శర్మ తదితర భక్తులు పాల్గొన్నారు. కాగా రథసప్తమి ప్రాధాన్యతను చాటుతూ మహా విద్యాపీఠం ప్రాంగణంలో అరుణ హోమం నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదములు పంపిణీ చేశారు.

# వైసీపీ కౌన్సిలర్లను సీఐ, పోలీసులు కిడ్నాప్ చేశారు : మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ :** పిడుగురాళ్ల మున్సిపాలిటీకి చెందిన వైసీపీ కౌన్సిలర్లను స్థానిక సీఐ, పోలీసులు కిడ్నాప్ చేశారని గురజాల వైసీపీ మాజీ శాసనసభ్యులు కాసు మహేష్ రెడ్డి ఆరోపించారు. వివరాల్లోకి వెళితే... పిడుగురాళ్ల మున్సిపాలిటీలో మొత్తం 33 మంది వైసీపీ కౌన్సిలర్లు ఉండగా, వారిలో వైస్ ఛైర్మన్ ఎన్నుకోగా, వైస్ ఛైర్మన్ గా ఎన్నికైన కొమ్ము ముక్కంటి గత కొన్ని నెలల క్రితం అనారోగ్య కారణాలతో చనిపోయిన సంగతి తెలిసిందే. దీంతో రాష్ట్రంలో ఖాళీ అయిన వైస్ ఛైర్మన్ పదవులను భర్తీ చేసేందుకు ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. దీంతో వైస్ ఛైర్మన్ ఎన్నిక అనివార్యమైంది. ఇదిలా ఉండగా ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సోమవారం జరగవలసిన వైస్ ఛైర్మన్ ఎన్నిక సభ్యులు రాకపోవడంతో వాయిదా వేసినట్లు ఎన్నికల ప్రత్యేక అధికారి గురజాల ఆర్డీవో మురళీకృష్ణ తెలిపారు. ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు మంగళవారం వైస్ ఛైర్మన్ ఎన్నిక జరగవలసి ఉంది. కానీ ఎన్నికకు సంబంధించి 32 మంది కౌన్సిలర్లలో కేవలం ఐదుగురు మాత్రమే మున్సిపల్ కార్యాలయానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి మురళీకృష్ణ మాట్లాడుతూ.. ఎన్నికల్లో పాల్గొనాలంటే సుమారు 17 మంది వరకు సభ్యులు పాల్గొనవలసి ఉన్నదని, కానీ కేవలం ఐదుగురు సభ్యులు మాత్రమే హాజరవ్వడంతో ఈ విషయాన్ని ఎన్నికల సంఘం దృష్టికి తీసుకువెళతానని అధికారి మురళీకృష్ణ తెలిపారు. దీంతో మున్సిపల్ కార్యాలయం పరిధిలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గురజాల డిఎస్పి, పిడుగురాళ్ల సీఐ వెంకటరావు



ఆధ్వర్యంలో డ్రోన్ కెమెరాల నిగాతో పోలీస్ సిబ్బందితో గట్టి బందోబస్తు నిర్వహించారు. ఈ సందర్భంగా పిడుగురాళ్ల పట్టణంలోని వైసీపీ కార్యాలయం నందు గురజాల వైసీపీ మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత సోమవారం రాత్రి నుండి మంగళవారం వరకు సుమారు 12, 13 మంది కౌన్సిలర్లను స్థానిక పోలీసులు, సి ఐ కిడ్నాప్ చేశారని ఆరోపించారు. తక్షణమే సిఐ ఆ కౌన్సిలర్ల బాధ్యత తీసుకొని వెంటనే వదిలి పెట్టకపోతే చట్టపరంగా, న్యాయపరంగా, రాజకీయపరంగా ఎటువంటి పోరాటం చేయాలో ఆ సీఐ పై అటువంటి పోరాటం జరుగుతుంది చేస్తామని కాసు మహేష్ రెడ్డి అన్నారు. ప్రతి కౌన్సిలర్ ఇంటికి వెళ్లి పోలీసులు మీపై కేసులు ఉన్నాయి మిమ్మల్ని సిఐ రమ్మంటున్నారని చెప్పి తీసుకెళ్లి ఎక్కడ పెట్టారో ఇంకా తెలియలేదని కాసు మహేష్ రెడ్డి అన్నారు. దీంతో అందరూ కౌన్సిలర్ల ఫోన్లు స్విచ్ ఆఫ్ అయినాయి అని మహేష్ రెడ్డి అన్నారు. కరిముల్లా కౌన్సిలర్ ఫోన్ ఒక్కటే ఆన్ లో ఉందన్నారు. అతనితో మాట్లాడాం, మీరే వినొచ్చని, ఫోన్ లో రికార్డింగ్ ను విలేకరులకు మహేష్ రెడ్డి వినిపించారు. కౌన్సిలర్లను కొంతమంది తెలుగుదేశం గూండాలు, సీఐ కలిసి కిడ్నాప్ చేశారన్నారు. దీనికి పూర్తి బాధ్యత సీఐ వహించాలన్నారు. ఇంకా గంట టైం ఉంది అని అన్నారు. కౌన్సిలర్ హాలుకు పోయే టైమ్ కౌన్సిలర్లు వస్తే అందరూ కలిసి వెళ్తారు అని అన్నారు. అక్కడ వైస్ ఛైర్మన్ ఎన్నిక జరుగుద్ది అని మహేష్ రెడ్డి అన్నారు . కౌన్సిలర్ ను కిడ్నాప్ చేసింది సీఐ అని పూర్తి బాధ్యత సీఐ వహించాలి అని మహేష్ రెడ్డి అన్నారు. తక్షణమే వారిని విడుదల చేయాలి, విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామ్ అని కాసు మహేష్ రెడ్డి అన్నారు. పోలీస్ స్టేషన్లో చూస్తే స్టేషన్లో వాళ్ళు లేరు అని మహేష్ రెడ్డి అన్నారు . ఈ ప్రెస్ మీట్ అవగానే ఎస్పీ తో మాట్లాడుతాం అని కాసు మహేష్ రెడ్డి అన్నారు. ఈ కిడ్నాప్ విషయాన్ని ఎలక్షన్ ఆఫీసర్ దృష్టికి తీసుకెళ్తా, ఈ వీడియోను కూడా అన్ని చానల్స్ కు ఇస్తున్నాం అని మహేష్ రెడ్డి అన్నారు. ప్రజాస్వామ్య పద్ధతులో జరగాల్సిన ఎన్నిక ఇది అని, అందుకే మేము ఎవరిని పిలవాలా మీరే చూస్తున్నారు అని అన్నారు. పిలిస్తే కొన్ని వందల వేల మంది వస్తారు అని కాసు మహేష్ రెడ్డి అన్నారు. వై.యస్.ఆర్.సీ.పీ పార్టీకి ఒక్కరికి కూడా మేము తెలియపరచలేదన్నారు. ఇది కౌన్సిలర్ల ఎన్నిక 32 మంది అక్కడికి పోవాల్సిన ఎన్నిక అని , దీనికి జనం ఎందుకులే అని, 32 మంది వెళ్తారు ఓటు వేస్తారని మహేష్ రెడ్డి అన్నారు . తక్షణమే సీఐ కిడ్నాప్ చేసిన వాళ్ళని వదిలిపెట్టండి అని డిమాండ్ చేశారు. వాళ్లు వెళ్లి ఎలక్షన్ లో పాల్గొంటారు. వదలకపోతే రేపు వైఎస్ఆర్ పార్టీ సిఐ పైన చట్టపరమైన యాక్షన్ తీసుకోవడం జరుగుతుందని మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి అన్నారు.

## పిడుగురాళ్లలోకి రావాలంటే నో హెల్మెట్ - నో ఎంట్రీ

**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ :** పిడుగురాళ్ల పట్టణంలో ద్విచక్ర వాహనదారులు ఇతర ప్రాంతాల నుండి పట్టడంలోకి ఎంటర్ కావాలంటే తప్పనిసరిగా హెల్మెట్ ఉంటేనే ఎంటర్ చేస్తామని సీఐ వెంకటరావు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మంగళవారం పట్టణానికి ఇరువైపులా ప్రవేశ మార్గం వద్ద నో హెల్మెట్- నో ఎంట్రీ అంటూ పోలీసు హెచ్చరికలు జారీ చేస్తూ బోర్డులను ఏర్పాటు చేయడం జరిగింది. దీంతో సిఐ వెంకటరావు ఆధ్వర్యంలో ఎస్ఐ మోహన్, శివ నాగరాజు, పోలీస్ సిబ్బంది హెల్మెట్ లేకుండా వచ్చేటువంటి ద్విచక్ర వాహనదారులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఇకమీదట పట్టణంలోకి ప్రవేశించాలంటే హెల్మెట్ లేకుండా రాకూడదని హెచ్చరించారు. ఈ సందర్భంగా సిఐ వెంకటరావు మాట్లాడుతూ, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ లేకుండా ప్రయాణం చేసినట్లయితే అనుకోని ప్రమాదాలతో ప్రాణాలు కోల్పోయి కుటుంబాలు ఇబ్బంది పడే పరిస్థితులు వస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

## వార్ వన్ సైడేనా..!

(మొదటి పేజీ తరువాయి)

ఈ ఎన్నికను ఎంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుందో అర్థమవుతోంది. ఈ పరిస్థితుల్లో కూటమి అభ్యర్థులను తట్టుకోవడం మిగిలిన వారికి సాధ్యమేనా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. అసెంబ్లీ ఎన్నికల జోరుతో ఈ ఎన్నికల్లోనూ విక్టరీ సాధిస్తామని.. వార్ వన్ సైడేనని అధికార కూటమి ధీమా వ్యక్తం చేస్తోంది. రాష్ట్రంలో గుంటూరు, కృష్ణ ఉమ్మడి జిల్లాల పట్టభద్ర ఎమ్మెల్సీకి ఫిబ్రవరి 27న ఎన్నికల జరగనుంది. ఇందుకోసం ఫిబ్రవరి 3న నోటిఫికేషన్ విడుదల చేస్తారు. మిగిలిన ఎన్నికలకు పట్టభద్ర ఎమ్మెల్సీలకు చాలా తేడా ఉంటుంది. ఈ ఎన్నికల్లో అభ్యర్థలను ప్రాధాన్యక్రమంలో ఎన్నుకోవాల్సివుంటుంది. ప్రాధాన్యత ఓట్లలో ఎవరికి ఎక్కువ వస్తే వారే విజేతలుగా గెలుస్తారు. 2004లో శాసనమండలి ఏర్పడిన తొలి నాళ్లలో మండలి ఎన్నికలను ప్రధాన రాజకీయ పక్షాలు పెద్దగా పట్టించుకునేవి కావు. కేవలం వామపక్షాలు, ఇండిపెండింట్లే ఎక్కువగా పోటీ చేసి గెలిచేవారు. ప్రధాన పార్టీలు కేవలం గవర్నర్ కోటాతోపాటు స్థానిక సంస్థలు, ఎమ్మెల్యేల కోటా సీట్లపైనే దృష్టి పెట్టేవి. అయితే గత ప్రభుత్వంలో ఈ సీన్ మారింది. అధికార, ప్రతిపక్ష పార్టీలు పట్టభద్ర ఎమ్మెల్సీ ఎన్నికలను సాధారణ ఎన్నికల రేంజ్ లో చూడటం మొదలుపెట్టాయి. దీంతో ఈ ఎన్నికకు ప్రాధాన్యం పెరిగిపోయింది. 2023లో రాష్ట్రంలో జరిగిన మూడు పట్టభద్ర ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ గెలిచింది. అదే అప్పటి వైసీపీ ప్రభుత్వానికి డేంజర్ బెల్ మోగించింది. క్యాడరులో జోష్ నింపిన ఈ ఎన్నిక అసెంబ్లీ పోరులో జైత్రయాత్రగా మారింది. ఈ పరిస్థితుల్లో అధికారంలోకి వచ్చిన వెంటనే గుంటూరు–క్రిష్ణా, గోదావరి జిల్లాల్లోని రెండు పట్టభద్ర ఎమ్మెల్సీలపైనా సీఎం చంద్రబాబు ఫోకస్ చేశారు. వాస్తానికి ఈ రెండు స్థానాల్లో ప్రస్తుతం పీడీఎఫ్ నేతలే ఎమ్మెల్సీలుగా వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో ఈ రెండు నియోజకవర్గాల పరిధిలో భారీగా ఓటర్ల నమోదు చేశారు. గతంలో రెండు చోట్ల లక్ష 50 నుంచి రెండు లక్షల ఓటర్లు మాత్రమే ఉండగా, ఇప్పుడు మూడు నుంచి మూడున్నర లక్షల మంది ఓటర్లు నమోదయ్యారు. గతంలో ఉపాధ్యాయులు, ఉద్యోగులు మాత్రమే పట్టభద్ర ఎమ్మెల్సీ ఓటర్లుగా నమోదయ్యేవారు కానీ, ఇప్పుడు డిగ్రీ చేసిన వారంతా ఓటర్లుగా తమపేరు నమోదు చేసుకోవడంతోపాటు టీడీపీ సానుభూతిపరులు పెద్ద సంఖ్యలో ఓటర్లుగా చేరారు. దీంతో వచ్చే ఎన్నిక ఏకపక్షంగా మారే అవకాశాలు ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. గత ప్రభుత్వంలో వైసీపీ కూడా తమ అభ్యర్థులను నిలిపినా, అప్పట్లో ప్రభుత్వ వ్యతిరేకత వల్ల టీడీపీ హవా కొనసాగింది. ఇప్పుడు వైసీపీ పోటీ చేసే పరిస్థితి లేకపోవడం, ప్రభుత్వం అధికారంలోకి వచ్చి కేవలం ఏడు నెలలు మాత్రమే అవ్వడంతో టీడీపీ కూటమికి ఎదురే ఉండదని అంటున్నారు. ప్రస్తుతానికి టీడీపీ కూటమి అభ్యర్థులుగా గోదావరి జిల్లాల పట్టభద్రుల స్థానానికి పేరాబత్తుల రాజశేఖర్, క్రిష్ణా–గుంటూరు జిల్లాల అభ్యర్థిగా మాజీ మంత్రి ఆలపాటి రాజా పోటీ చేస్తున్నారు. వీరితో పలువురు ఇండిపెండెంట్లు, వామపక్షాల నేతలు పోటీకి సై అంటున్నారు. అయితే అధికార పక్షాన్ని ఢీకొట్టే స్థితిలో లేకపోవడంతో వార్ వన్ సైడ్ అవుతుందా? లేక అధికార పక్ష ఓటర్లు అంతా ఎవరైనా అభ్యర్థికి మద్దతుగా నిలుస్తారా? అన్నది చూడాల్సివుంది. ఏదిఏమైనా రెండు నియోజకవర్గాల్లో ప్రస్తుతం రాజకీయం ఆసక్తికరంగా మారింది. ఇదిలా ఉండగా గుంటూరు కృష్ణాజిల్లాల పట్టభద్రుల కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఇప్పటికే గుంటూరు జిల్లాలోని ఎమ్మెల్యేలు, ఎంపీ , కేంద్రమంత్రి తదితరులతో కలిసి పట్టభద్రులతో ఆత్మీయ సమావేశాలు ఏర్పాటు చేసి ఓట్లు అభ్యర్థించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో ఆలపాటి ఆత్మీయ సమావేశాలు నిర్వహించారు.

## పరిశ్రమలు, భూ యజమానుల్ని బెదిరిస్తే కఠిన చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

సమీక్ష నిర్వహిస్తానన్నారు. ఆర్డీవోతో కూడా మాట్లాడినట్లు చెప్పారు. అన్నీ సక్రమంగా ఉన్నా అధికారులు లంచాలు అడిగితే తన దృష్టికి తీసుకురావాలని, ఎవరైనా తన పేరు చెప్పి లంచాలు అడిగినా, పర్సంటేజీలు అడిగినా, వాటాలు అడిగినా వెంటనే తన దృష్టికి తీసుకొస్తే వారిపై కేసులు పెట్టి లోపల వేయిస్తానని తెలిపారు. వినుకొండలో దందాలకు కాలం చెల్లుబాటు అయిపోయిందన్నారు. వివాదాల్లో ఉన్న భూములను కొనుగోలు చేసి అనవసరంగా సమస్యల్లో ఇరుక్కోవద్దని చెప్పారు.

## పంట భీమాపై లోక్ సభలో గళం విప్పిన ఎంపీ లావు

(మొదటి పేజీ తరువాయి)

ఆహార భాండాగారం కావాలని బడ్జెట్ లో కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కూడా కోరారు. అయితే రైతులు పండిస్తున్న సుమారు 200 పంటలకు గాను, కేవలం సుమారు 60 పంటలకే బీమాను వర్తింపజేస్తున్నారు, ఇన్సూరెన్స్ కంపెనీలు కూడా పబ్లిక్ రంగంలో 5, ప్రైవేట్ రంగంలో 15 మాత్రమే ఉన్నాయని అన్నారు. బీమా కంపెనీల సంఖ్యను పెంచడమే కాకుండా అత్యధిక పంటలకు బీమాను వర్తింపజేయాలని, ఫసల్ బీమా పథకాన్ని బ్లాక్ లెవల్ నుంచి గ్రామస్థాయికి విస్తరింపజేసినట్లే రైతు పండించే ప్రతి ఎకరాకూ, ప్రతి పంటకూ బీమా వర్తింపజేసే విధంగా నిర్ణయాలను తీసుకోవాలని ఎంపీ కోరారు. అందుకు కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ సమాధానమిస్తూ "ఫసల్ బీమా యోజనలో టెక్నాలజీ ఉపయోగిస్తున్నాం.. రిమోట్ సెన్సింగ్ డేటా ద్వారా పంటనష్టాన్ని అంచనా వేస్తున్నాం.. తద్వారా బీమా కంపెనీలు బీమా చెల్లింపులు చేయడం సులభతరం చేశాం.. మరిన్ని పంటలను ఫసల్ బీమా పరిధిలోకి తెస్తున్నాం. అలాగే బీమా కంపెనీలు 0కి చేరాయి. ఇంకా పెరుగుతాయి.. సభకు తెలియజేశారు.

## రెండు గ్రామాల్లో పొలం పిలుస్తుంది



**మాచవరం, మేజర్ న్యూస్:** మాచవరం మండలం లోని పిల్లుట్ల, సింగరాయపాలెం గ్రామాల్లో వ్యవసాయ శాఖ వారి ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారిని కే. రామమ్మ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మొక్కజొన్న పంటను పరిశీలించి ఈ క్రింది సూచనలు చేయడం జరిగింది. మొక్కజొన్న పంటలో కత్తెర పురుగును ముఖంపై తిరగబడిన వై ఆకారంలో తెల్లని చారని కలిగి ఉండి, ఉదర భాగంలో ఆఖరి ఖండితం పై నల్లటి 4 చుక్కలు చతురస్రాకారంలో (::) ఉంటుందని, దీనివలన నష్టం ఆకు సుడులు మరియు కాండాన్ని కూడా తొలచి రంధ్రాలను చేసి పంటను నష్టపరుస్తుంది. మొక్కజొన్న కంకి మరియు లేత కాడం భాగాన్ని కూడా తిని నష్టపరుస్తుంది. కత్తెర పురుగు ఉధృతి ఎక్కువగా ఉన్నట్లయితే ఏమామెక్టిన్ బెంజియేట్ 80. గ్రాములు లేదా స్పైనోసాడ్ 60 ఎంఎల్ ఎకరానికి సుడులు లేదా మొవ్వ లోపలి ఆకులు పూర్తిగా తడిచేటట్లు పిచికారి చేయాలి, అవసరాన్ని బట్టి 2-3 సార్లు మందు పిచికారి చేయాలని ఎదిగిన గొంగళి పురుగు నివారణకు 10 కిలోల తవుడు రెండు కిలోల బెల్లం మరియు రెండు లీటర్ల నీళ్లు కలిపి 24 గంటల పాటు పులియపెట్టి ఆ మిశ్రమాన్ని 10 గ్రాముల ధయోడికారబ్ మందును జోడించి సాయంత్రం వేళల్లో సుడులు లేదా మొవ్వలు చేయాలని తెలియజే శారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది షేక్ యాకోబు కే నరసింహ నాయక్ లు రైతులు పాల్గొన్నారు.


## సంపద తయారీ కేంద్రాలను పరిశీలన





**నూజెండ్ల మేజర్ న్యూస్ :** చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను పూర్తిగా వాడుకులోకి తేవాలని ఈవోపీఆర్డి షేక్ రబ్బాని అన్నారు. మంగళవారం మండలంలోని తెల్లపాడు, కంభం పాడు, పమిడి పాడు గ్రామా లలో గల సంపద తయారీ కేంద్రాలను పరిశీ లించారు. ఈ సందర్భంగా ఈవోపీఆర్డి మాటా డుతూ పంచాయతీ కార్యదర్శులు, సర్పంచుల సహకారంతో క్లాత్ మిత్రాలు ప్రతిరోజు గ్రామాల్లో ఉన్న చెత్తన స్వీకరించి వర్మి కంపోస్టు తయారు చేసి రైతులకు అందజే యాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పమిడిపాడు సర్పంచ్ దాసి శ్రీనివాసరావు, కంభంపాడు వైస్ సర్పంచ్ అనిల్, తెల్లబాడు సర్పంచ్ నాగలక్ష్మి వీరాంజనేయులు, పంచాయతీ కార్యదర్శులు హాసన్ పీరా, వెంకట్రావు, ప్రభుకుమార్, స్వచ్ఛభారత్ మండల రిసోర్స్ కోఆర్డినేటర్ కంచర్ల సుబ్బరామయ్య పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలి



**గుంటూరు, మేజర్ న్యూస్ :** ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవరగా శాసనమండలి ఎన్నికల ప్రక్రియ నిర్వహణపై న్యూఢిల్లీ నుంచి భారత ఎన్నికల సంఘం అధికారులు మంగళవారం రిటర్నింగ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శిక్షణ నిర్వహించారు. శిక్షణలో భాగంగా అధికారులు మాట్లాడుతూ శాసనమండలి ఎన్నికలు పారదర్శకంగా, ప్రశాంతంగా జరిగేందుకు ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటిస్తూ నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, ఉప సంహరణ సక్రమంగా నిర్వహించాలన్నారు. ఎన్నికలకు సంబంధించిన అన్ని ప్రక్రియలు ముందస్తుగా అన్ని జాగ్రత్తలు తీసుకొని పటిష్టంగా చేపట్టాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి రిటర్నింగ్ అధికారి , జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ, సంయుక్త కలెక్టర్ ఏ భార్గవ్ తేజ, ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల సహాయక రిటర్నింగ్ అధికారి మరియు జిల్లా రెవెన్యూ అధికారి ఖాజావలి అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్రం కోసం సీఎం చంద్రబాబు అహర్నిశలు కష్టపడుతున్నారు





**చిలకలూరిపేట మేజర్ న్యూస్ :** ఎమ్మెల్సీ అభ్యర్థి మాజీమంత్రి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ యువజన నాయకుడిగా తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించి, అంచెలంచెలుగా ఎదిగారని, ఈ నెల 27న జరిగే ఎన్నికలో మొదటిప్రాధాన్యత ఓటు వేసి, ఆయన్ని భారీ మెజారిటీతో గెలిపించాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పిలుపునిచ్చారు. ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్ర ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఆలపాటి ఎంపికపై రాష్ట్రవ్యాప్తంగా హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయని, ఆయన అనుభవం మండలికే వన్నెతెస్తుందన్నారు. మంగళవారం పట్టణంలో జరిగిన నియోజకవర్గ పట్టభద్రుల ఆత్మీయసమావేశంలో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్, ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు, చైర్మన్ దినేష్ రెడ్డి తో కలిసి మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొన్నారు. కేంద్రంలో మోదీ, రాష్ట్రంలో కూటమిప్రభుత్వం అధికారంలో ఉన్నందునే రాష్ట్రప్రజలు, మనం నిర్భయంగా, ప్రశాంతంగా జీవిస్తున్నామనేది కాదనలేని వాస్తవమన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి కాకుంటే పరిస్థితి ఎలా ఉండేదో ఒక్కసారి ఊహించుకోవాలన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా గతంలో వివిధ అభివృద్ధి పనులు చేసిన నాయకులు ఓర్పుతో ఉండాలన్నారు. రాత్రికి రాత్రే అద్భుతాలు జరగవని, పార్టీని, ప్రజల్ని నమ్ముకున్నవారికి ప్రభుత్వం కచ్చితంగా న్యాయం చేస్తుందన్నారు. వైసీపీప్రభుత్వంలా దుర్మార్గ రాజకీయాలు కూటమిప్రభుత్వం చేయదన్నారు. పదవులు, పనులు దక్కలేదని మథనపడకుండా, ప్రభుత్వ ఆలోచనలకు తగినట్టు నడుచుకుంటే ఎప్పటికైనా తప్పకుండా న్యాయం జరుగుతుందని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. జగన్ దుర్మార్గం,

> **ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు**
>
> - **పట్టభద్రల ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఎంపిక మంచి నిర్ణయం, ఆయన అనుభవం పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి గా పోటీ చేస్తున్న రాజేంద్రప్రసాద్ శాసన మండలికే వన్నెతెస్తుంది ఎమ్మెల్యే ప్రత్తిపాటిపుల్లారావు.**
> - **చిలకలూరిపేట- నియోజకవర్గంలో ఒక్క ఓటు కూడా చేజారిపోకుండా, బూత్ ఇన్‌ఛార్జ్‌లు బాధ్యతతో పనిచేయాలన్నారు**

విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని కాపాడి పూర్వవైభవం తీసుకొచ్చేందుకు చంద్రబాబు విరామం లేకుండా పనిచేస్తున్నారని పుల్లారావు తెలిపారు. కేంద్రంలో రాష్ట్రం కీలకం కాబట్టే, చంద్రబాబు.. పవన్ కల్యాణ్ ల చొరవతో నిధులు వస్తున్నాయన్నారు. కూటమిపార్టీల నాయకులతో సమన్వయం చేసుకుంటూ, చిలకలూరి పేట నియోజకవర్గ అభివృద్ధే తొలిప్రాధాన్యతగా ముందుకు వెళ్తున్నట్టు పుల్లారావు తెలిపారు. శివరాత్రి మరుసటి రోజు జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలో మన నియోజకవర్గంలోనే అత్యధిక ఓట్లు ఆలపాటికి పోలయ్యేలా బూత్, క్లస్టర్ ఇన్ ఛార్జ్ లు బాధ్యతతో పనిచేయాలి. 30 మంది ఓటర్లకు ఒకరిని నియమించామని, వారంతా ఇంచార్జ్ లతో సమన్వయం చేసుకోవాలన్నారు. కూటమి పార్టీల్లో అభిప్రాయబేధాలు లేనేలేవని, ఎక్కడా ఏ ఊరిలో కూడా చిన్నసమస్య లేకుండా అందరూ ఐక్యంగా పనిచేసి, రాజేంద్రప్రసాద్ కు భారీమెజారిటీ దక్కేలా చూడాలని పుల్లారావు స్పష్టం చేశారు. నిరుద్యోగ యువత కేంద్రప్రభుత్వ పథకాలు, సబ్సిడీలను సద్వినియోగం చేసుకొని పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని ఆయన సూచించారు.

**ప్రత్తిపాటి మంచి సౌమ్యుడు, తానొవ్వక.. ఇతరులను నొప్పింపక అన్నట్టు వ్యవహరిస్తాడు : ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్**

ఈ ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు చరిత్రాత్మక తీర్పునిచ్చారని, వారి విశ్వాసం, నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ కూటమిప్రభుత్వం పనిచేస్తోందని రాజేంద్రప్రసాద్ తెలిపారు. దేశంలోనే అపార అనుభవమున్న నాయకుడు, పరిపాలనాదక్షుడిగా చంద్రబాబుకి గొప్ప పేరుందని, పరిపాలనలో కీలకసంస్కరణలు అమలుచేస్తున్నారని ఆలపాటి కొనియాడారు. తాను మంత్రిగా ఉన్నప్పుడు అభివృద్ధి పనులకు రూ.10 లక్షల గ్రాంట్ రావడమే గొప్పని, అలాంటిది రూ.1000 కోట్లతో చిలకలూరిపేట బైపాస్ నిర్మాణం చేయడం ప్రత్తిపాటికే సాధ్యమైందన్నారు. పుల్లారావు పార్టీ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా ఉన్నప్పుడు దమ్ము, ధైర్యం ఉన్న వారందరినీ ప్రోత్సహించి, పార్టీకి నూతనోత్తేజాన్ని ఇచ్చారని ఆలపాటి తెలిపారు. పుల్లారావు మంచి సౌమ్యుడని, తానొవ్వక.. ఇతరులను నొప్పింపక అన్నట్టు వ్యవహరిస్తాడన్నారు. గతంలో పనులుచేసి నేటికి బిల్లులు క్లియర్ కాని పార్టీ నాయకులు ఎవరూ అధైర్యపడాల్సిన పనిలేదని, ప్రతిపైసా వచ్చేలా చూస్తామని ఆలపాటి హామీ ఇచ్చారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రతిఒక్క ఓటు అవసరం అని పార్టీ నాయకులు, కార్యకర్తలు గెలుపుకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజా రమేష్, బీజేపీ ఇంచార్జి జయరామి రెడ్డి, మూడు పార్టీల రాష్ట్ర, జిల్లా నాయకులు, క్లష్టర్ లు, యూనిట్ ఇంచార్జి లు, బుత్ ఇంచార్జి లు, వార్డు నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.





# వైభవంగా భావనా ఋషి 45వ కళ్యాణ మహోత్సవం





**మాచవరం , మేజర్ న్యూస్ :** మాచవరంలోని భద్రావతి సమేత శ్రీ భావన ఋషి స్వామివారి 45వ కళ్యాణం మహోత్సవం మంగళవారం వైభవంగా నిర్వహించారు. ముందుగా ఉత్సవ విగ్రహాలను ఊరేగింపు నిర్వహించి ఎదురు కోళ్లను అనంతరం మిషన్ భాయి సెంటర్లోని కళ్యాణ మండపంలో స్వామివారి కళ్యాణం నిర్వహించారు. కళ్యాణం సందర్భంగా పుణ్య దంపతులు పీట్ల మీద కూర్చొని దేవుని కళ్యాణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలకు లక్కీ డ్రా నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఆంధ్ర తెలంగాణ పద్మశాలీలు శ్రీ బద్రావతి సమేత భావన ఋషి కళ్యాణమునకు తరలివచ్చారు. కమిటీ వారు పలువురు పద్మశాలీలను సన్మానం చేశారు. అనంతరం రాత్రికి స్వామివారి ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కళ్యాణ వేడుకలు తిలకించేందుకు ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరైన వారికి అన్ని ఏర్పాట్లు దేవస్థానం అధ్యక్షులు చిన్న భాస్కర్ రావు, కమిటీ సభ్యులు చేశారు.

# మరుగున పడిన విద్యారంగ సమస్యలకు లోకేష్ పరిష్కారాలు : చీఫ్ విప్ జీవీ





**వినుకొండ, మేజర్ న్యూస్ :** ఎన్నో ఏళ్లుగా మరుగున పడిన విద్యారంగం సమస్యలకు మంత్రి లోకేష్ స్వల్ప వ్యవధిలోనే పరిష్కారాలు చూపిస్తున్నారని అన్నారు ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. వినుకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఒక్క వాట్సాప్ మెస్సేజ్ చేస్తే రాష్ట్రం మొత్తం మధ్యాహ్న భోజనం పథకం పునఃప్రారంభించడం, ఫీజు బకాయిల చెల్లింపు, మౌలిక వసతుల కల్పన, బోధనా సిబ్బంది నియామకాలే అందుకు నిదర్శనం అన్నారు. మంగళవారం వినుకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల 56వ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన డిగ్రీలు, పీజీలు చేసిన వారికి ఉద్యోగావకాశాల కోసం విదేశాలకు వెళ్లి లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చి పరిశ్రమలు పెట్టిస్తున్న మంత్రి లోకేష్‌కి అభినందనలు తెలిపారు. 7 నెలల్లోనే రూ.6 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చారని, వీటి ద్వారా యువతకు 4 లక్షలకుపైగా ఉద్యోగాలు రాబోతున్నాయని చెప్పారు. వైసీపీ పాలనలో లక్షల కోట్లు దోచుకున్నారని, పేద విద్యార్థుల ఫీజులు పెండింగ్ పెట్టి పోయారని కూటమి వచ్చాక ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులున్నా రీయింబర్స్‌మెంట్ ఆఫ్ ట్యూషన్ ఫీజు తొలి విడత మొత్తాన్ని విడుదల చేశారన్నారు. మొదట 571.96కోట్లు ఇచ్చారని, ఈవారంలో మరో 216కోట్లు ఇస్తున్నారని తెలిపారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కింద ఈ ఏడాది 2 లక్షల మందికి పైగా ఇంటర్ విద్యార్థులకు ఇంటర్ పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు, స్కూల్ బ్యాగులను ఉచితంగా అందించారని గుర్తు చేశారు. జూన్‌లోనే తల్లికి వందనం పథకం అమలు కాబోతోందని తెలిపారు. కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ ఇంటర్ విద్యార్థులను పరీక్షలు, పోటీ పరీక్షల కోసం సన్నద్ధం చేసేందుకు మంత్రి లోకేష్ చెన్నై ఐఐటి ప్రొఫెసర్లతో "విద్యాశక్తి" కోచింగ్ ఇస్తున్నారని చెప్పారు. పైలెట్ ప్రాజెక్టు కింద అనంతపురం, గుంటూరులో విద్యా శక్తి మొదలుపెట్టి జేఈఈ బోధన చేస్తున్నారని తెలిపారు. భవిష్యత్తులో అన్ని కాలేజీల్లో పోటీ పరీక్షల్లో ర్యాంకులు సాధించేలా చర్యలు చేపడుతున్నారని తెలిపారు. జూనియర్ కళాశాల అంటే జీవీ ఆంజనేయులు కళాశాలగా అంతా భావిస్తారని, పేద విద్యార్థులు ఎక్కడ చదివితే అక్కడ తన మనసు, ప్రేమ, ఆప్యాయతలు ఉంటాయన్నారు. ప్రస్తుతం కళాశాలలో సరిపడా సిబ్బంది లేరని, త్వరగా వారిని భర్తీ చేసేలా ప్రభుత్వానికి లేఖ పంపుతానని చెప్పారు. ఈ సంవత్సరం ఎవరైతే బాగా చదివి మంచి మార్కులు సాధిస్తారో వారికి ప్రతిభ ఉపకార వేతనాలు అందిస్తామని, గోనుగుంట్ల సత్యనారాయణ మెమోరియల్ స్కాలర్‌షిప్‌ల కింద మొదటి మూడు బహుమతులు అందిస్తామన్నారు.

# కోటప్పకొండ తిరుణాళ్లకు నిధులు కేటాయించండి

**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** ఈనెల చివరి వారంలో జరగనున్న కోటప్పకొండ తిరుణాళ్లకు రాష్ట్ర పండుగ హోదా నిధులను కేటాయించాలని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కలిసి కోరారు. అదేవిధంగా నియోజకవర్గంలో ఎన్నో సమస్యలు పేరుకుపోయి ఉన్నాయని, వాటి అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని కోరారు. ఎమ్మెల్యేతో పాటు డాక్టర్ రవీంద్ర, వేల్పుల సింహాద్రి యాదవ్, కనుమూరి లక్ష్మి ఉన్నారు.



# శివారు ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి


## నగర కమిషనర్ పులి శ్రీనివాసులు

**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :** గుంటూరు నగర శివారు ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనపట్ల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, సచివాలయ కార్యదర్శులు ప్రజల నుండి అందే ఫిర్యాదులు, అర్జీల పట్ల భాధ్యతగా వ్యవహరించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. మంగళవారం కమిషనర్ నల్లపాడు శ్రీనివాస కాలనీ నివాసితులు మౌలిక వసతులు కోరుతూ అందించిన అర్జీ మేరకు సదరు కాలనీ, నల్లపాడు చెరువు, ఏటుకూరు రోడ్ కంపోస్ట్ యార్డ్, బ్రాడీపేట మస్టర్ పాయింట్ తనిఖీ చేసి తీసుకోవాల్సిన చర్యలపై ఇంజినీరింగ్, పట్టణ ప్రణాళిక, ప్రజారోగ్య అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ తొలుత శ్రీనివాస కాలనీలో అర్జీ అందించిన స్థానిక ప్రజలతో కలిసి పర్యటించి, వారి ద్వారా సమస్యలు అడిగి తెలుసుకొని, మాట్లాడుతూ శ్రీనివాస కాలనీలో డ్రైనేజి వ్యవస్థ సరిగా లేకపోవడం వలన మురుగు పారుదల లేక ఇబ్బందులు పడుతున్నారని, అందుకు తగిన విధంగా సమగ్ర ప్రణాళిక సిద్దం చేయాలని ఈఈని ఆదేశించారు. కాలనీ మెయిన్ రోడ్ ని ఆర్%డ%బి అధికారులతో సమన్వయం



చేసుకొని, సర్వే చేసి, డ్రైన్, రోడ్ ఆక్రమణలను తొలగించాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. సచివాలయ కార్యదర్శులు తమ సచివాలయం పరిధిలో ప్రజలకు అందుబాటులో ఉండి, సమస్యల పరిష్కారానికి సంయుక్తంగా కృషి చేయాలన్నారు. నల్లపాడు చెరువుని పరిశీలించి, వివరాలు అడిగి తెలుసుకొని అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్దం చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ఏటుకురూ రోడ్ లోని జిఎంసి కంపోస్ట్ యార్డ్ ని పరిశీలించి, యార్డ్ కి ప్రతి రోజు చెత్తని తెస్తున్న వాహనాల ట్రిప్ ల వివరాలను నివేదికలో అందించాలన్నారు. తొలుత బ్రాడీపేట మస్టర్ పాయింట్ ని పరిశీలించి, కార్యదర్శులు మస్టర్ సమయానికి విధులకు రావాలని, పారిశుధ్య నిర్వహణ విధుల్లో నిర్లక్ష్యంగా ఉంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పర్యటనలో ఎస్ఈ నాగ మల్లేశ్వరరావు, సిఎంఓహెచ్ డాక్టర్ అమృతం, డిసిపి సూరజ్ కుమార్, ఈఈ సుందర్రామిరెడ్డి, ఎంహెచ్ఓ డాక్టర్ రవిబాబు, ఏసిపి వెంకటేస్వర్లు, ఆర్ఓ రెహ్మాన్, ఏఈలు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

# నేడు నుంచి మొర్జంపాడు తిరునాళ్ల




**మాచవరం, మేజర్ న్యూస్ :** మండలంలోని మొర్జంపాడు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి కళ్యాణ మహోత్సవ సందర్భంగా బుధవారం నుండి ప్రారంభం అవుతాయని ఆలయ కమిటీ వారు తెలిపారు. 6న సేవ, 7న లక్ష్మీ నరసింహ స్వామి వారి కళ్యాణం, 8 నుండి 11 వరకు జాతీయస్థాయి ఎడ్ల బల ప్రదర్శన పోటీలు నిర్వహిస్తారని వారు పేర్కొన్నారు. ప్రతిరోజు పౌరాణిక సాంఘిక నాటకాల కోలాటం భజన కార్యక్రమం నియోజకవర్గ సాయి షటిల్ పోటీలు నిర్వహించబడతాయని వారు తెలిపారు.

# వ్యవస్థ మారాలి - అవస్థ తీరాలి

## విద్యార్థులకు మనమిచ్చే నిజమైన ఆస్తి విద్య

## ఎమ్మెల్సీ, స్ఫూర్తి ఫౌండేషన్ వ్యవస్థాపకులు లేళ్ళ అప్పిరెడ్డి




**గుంటూరు మేజర్ న్యూస్ :** "నేటి విద్యార్థులే రేపటి నవ సమాజ నిర్మాతలు అనేది నానుడి. అలాంటి విద్యార్థులపై ఈరోజు చేసే ఖర్చు వారు, వారి కుటుంబ భవిష్యత్తుకే కాకుండా, యావత్ సమాజ అభివృద్ధికి, శ్రేయస్సుకు పెట్టుబడి వంటిది అంటారు. వారి తలరాతను మార్చే శక్తి గల విద్యే పిల్లలకు మనమిచ్చే నిజమైన ఆస్తి" అని శాసనమండలి సభ్యులు, స్ఫూర్తి ఫౌండేషన్ వ్యవస్థాపకులు తన వ్యక్తిగత అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. మంగళవారం గుంటూరులోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ, అంతటి విలువైన విద్యను కేవలం పేదరికం వలన పొందలేక పోవడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. అందుకే "వ్యవస్థ మారాలి - పేద విద్యార్థులకు ఈ అవస్థ తీరాలి" అందరికీ అత్యున్నత ప్రమాణాలతో కూడిన నాణ్యమైన విద్య ఉచితంగా అందుబాటులోకి రావాలి" అని అన్నారు. స్ఫూర్తి ఫౌండేషన్ ఏర్పాటు చేసిన నాటి నుంచి పేద విద్యార్థులకు అన్ని విధాలా అండగా నిలుస్తున్నట్లు ఆయన చెప్పారు. అందులో భాగంగానే ఈ సంవత్సరం గుంటూరు నగరంలోని 14 మున్సిపల్, 2 ప్రభుత్వ పాఠశాలలు, రూరల్ పరిధిలోని 8 జిల్లా పరిషత్ మొత్తం 24 ఉన్నత పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న 2025 మంది విద్యార్థులకు అత్యంత ప్రయోజనకరంగా యస్‌యస్‌సి న్యూ మోడల్ టెస్ట్ పేపర్ - 2025 పుస్తకాన్ని ఉచితంగా అందజేసినట్లు ఆయన తెలిపారు. మా ఈ చిరు ప్రయత్నం కొందరి జీవితాల్లో అయినా పేదరికపు చీకట్లు తొలగించే జ్ఞాన జ్యోతులు వెలిగిస్తే తమకంతే చాలని.. స్ఫూర్తి ఫౌండేషన్ అందించిన ఈ చిన్న అవకాశాన్ని సదవకాశంగా మలచుకుని, ప్రతి ఒక్కరూ బాగా చదువుకుని మంచి ఫలితాలు సాధించాలని.. ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.


18 వసంతాల 'నేటి దినపత్రిక సూర్య' మహాయజ్ఞంలో
'నేటి దినపత్రిక సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో
అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను
అధిగమించింది. ఈ ప్రస్థానంలో
సూర్యాక్షరంతో మమేకమైన 'నేటి దినపత్రిక సూర్య'
కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు.
మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు పేరుపేరునా
కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు... పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.
సెల్ : 9705554777

# చిత్తడి నేలలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిదీ



## జిల్లా సైన్స్ అధికారి షేక్ గౌసుల్ మీరా

**గుంటూరు మేజర్ న్యూస్ :** గుంటూరులోని పాత బస్టాండ్ సెంటర్లోని స్థానిక పరీక్షాభవన్ నందు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సోమవారం ఆంధ్రప్రదేశ్ నేషనల్ గ్రీన్ కోర్ వారి సౌజన్యంతో ప్రపంచ చిత్తడి నేల దినోత్సవం-2025 కార్యక్రమాన్ని నిర్వహించినట్లు గుంటూరు జిల్లా సైన్స్ అధికారి షేక్ గౌసుల్ మీరా తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాస్థాయిలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఉర్దూ పాఠశాలల డి.ఐ మొహమ్మద్ ఖాసిం మాట్లాడుతూ భూమి పై ప్రాణికోటి మనగడకు చిత్తడి నేలే మూలమని, నీటి వనరులకు, మంచినీటికి మూలాలుగా ఉన్న చిత్తడి నేలలు భూమి ఉపరితలం నుంచి వ్యర్థాలను వడపోస్తాయన్నారు. సముద్రం, నది, ఇతర నీటి వనరుల తీర ప్రాంతంలో లోతు తక్కువ ఉండి ఎక్కువ కాలం నీటి నిల్వ ఉండే భూములను చిత్తడి నేలలు అంటారని . మంచి నీటి సరస్సులు, ఉప్పునీటి సరస్సులు, మడ అడవులున్న తీర ప్రాంతాలన్నీ చిత్తడి నేలలేనని అన్నారు. అలల తాకిడికి దెబ్బ తినకుండా ఈ చిత్తడి నేలలు అడ్డు కట్ట వేస్తాయన్నారు. అరుదైన మొక్కలకు, పక్షులకు, జంతువులకు, చేపల గుడ్లు పెట్టడానికి ఈ చిత్తడి నేలలు చాలా అనుకూలమని తెలిపారు. నీటి నాణ్యతను పెంచడంలోనే కాలుష్య కారకాలను గ్రహించడంలోను ఈ చిత్తడి నేలలు ప్రాధాన్యతను పోషిస్తాయని అన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారులు బి.వి.రమణయ్య, జ్యోతి కిరణ్, ప్రధానోపాధ్యాయులు వసుంధర, రాజీవ్ రత్న, రిసోర్స్ పర్సన్లు శివశంకర్, అప్పారావు, శాంతిప్రియ, గంగాధర్, మల్లికార్జున రావు, ఏకాంబరేశ్వరరావు, ధనయ్య, గైడ్ టీచర్లు పాల్గొన్నారు.

**విజేతల వివరాలు:**

క్విజ్ : ప్రభుత్వ ఉన్నత పాఠశాల, రైలుపేట, గుంటూరు (ప్రథమ బహుమతి), అంకిరెడ్డిపాలెం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల (ద్వితీయ బహుమతి) నూతక్కి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ( తృతీయ బహుమతి).

**డ్రాయింగ్:**

వి. వినీత, ఎస్ జి ఎస్ కె ఎం సి గవర్నమెంట్ ఉన్నత పాఠశాల, గుంటూరు (ప్రథమ బహుమతి)బీ ఎస్. ధనుష, ఎస్ కె ఎస్ ఎం సి ఉన్నత పాఠశాల, గుంటూరు (ద్వితీయ బహుమతి), పి. శ్రావణి, ఏపీ ఆర్ ఎస్ మైనారిటీ బాలికల ఉన్నత పాఠశాల, గుంటూరు ( తృతీయ బహుమతి)

**వ్యాసరచన:..**

ఎం. భవిష్య, ఉప్పలపాడు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల (ప్రథమ బహుమతి), ఎస్.కె. హఫ్సనాజ్, ఎస్ జె ఆర్ ఆర్ యం సి ఉన్నత పాఠశాల గుంటూరు (ద్వితీయ బహుమతి), ఎస్. సిరి, నారాకోడూరు జిల్లా పరిషత్ ఉన్నత ( తృతీయ బహుమతి)

## కార్యకర్తలకు అండగా ఉంటాం : కుర్రి శివారెడ్డి



**వెల్దుర్తి, మేజర్ న్యూస్ :** వెల్దుర్తి మండలంలోని కొత్తపుల్లారెడ్డిగూడెం గ్రామం నందు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కేతావత్ భిక్ష్య నాయక్ అనారోగ్యంతో మృతి చెందారు. సమాచారం అందుకున్న టిడిపి రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ కుర్రి శివారెడ్డి కొత్త పుల్లారెడ్డిగూడెంలోని టిడిపి సీనియర్ నాయకులు రేఖ్య నాయక్ ఇంటి వద్దకు చేరుకుని ఆయన తండ్రి మృతిపై వారి కుటుంబ సభ్యుల్ని పరామర్శించి, ధైర్యం చెప్పారు. అనంతరం భిక్ష్య నాయక్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భిక్ష్య నాయక్ మృతి పార్టీకి తీరని లోటని అన్నారు. అదేవిధంగా మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటారని భరోసా ఇచ్చారు. అదేవిధంగా పార్టీని నమ్ముకున్న కార్యకర్తలను ఎల్లప్పుడూ కాపాడుకుంటామని ధైర్యం చెప్పారు. ఈ సమయంలో వెల్దుర్తి మండల టిడిపి నాయకులు పులుసు శివారెడ్డి, పలువురు కూటమి నాయకులు ఉన్నారు.

## కీటకజనిత వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



**తెనాలి, మేజర్ న్యూస్ :** ఆశా డే సందర్భంగా పట్టణంలోని సుల్తానాబాద్, పద్మశాలిపేట పట్టణ ఆరోగ్యకేంద్రములో మంగళవారం సమీక్ష నిర్వహించారు. అసిస్టెంట్ మలేరియా అధికారి ప్రభాకరరెడ్డి మాట్లాడుతూ కీటక జనితవ్యాధులపై ప్రజలకు అవగాహన కలిగించాలని దోమల నివారణకు తీసుకొనవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. జనబాహుళ్యము గల ప్రదేశములలో దోమతెరలను తప్పక వాడాలని, ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలని, వ్యాధికారక దోమ ఒకరి నుండి ఇంకొకరిని కుట్టుట వలన వ్యాధి ఎక్కువగా ప్రబలుతుందని తెలియజేశారు. ఈ నెల 10వ తేదీ నులిపురుగుల నివారణ మాత్రలను ప్రతి ఒక్కరికి పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. గర్భిణీ స్త్రీల నమోదు సత్వరమే రిజిస్టర్ చేయాలని, ఆసుపత్రి ప్రసవాలను ప్రోత్సహించాలని తెలియజేశారు. ప్రపంచ క్యాన్సర్ నివారణ దినోత్సవం సందర్భంగా కేన్సర్ వ్యాధిపట్ల స్త్రీలకుఅవగాహన కలిగించాలన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ ఊరబండి మహిత, డాక్టర్ దివి కిషోర్ కుమార్, సబ్ యూనిట్ అధికారి అంది బాలచంద్రమౌళి, హెల్త్ విజిటర్స్ పాగోలు వెంకటేశ్వరమ్మ, చింతలప్రసన్న పుష్పలత, హెల్త్అసిస్టెంట్ షేక్ నవీద్, ఏఎన్ఎంలు,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## అస్పృశ్యత పనులను త్యజించండి : కలెక్టర్ అరుణ్ బాబు

**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** చెత్తను సేకరించి జీవిస్తున్న వారు ఆ అస్పృశ్యత పనిని మానుకొని ఉపాధి కోసం వేరే పనులకు మార్పు చెందాలని జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు అన్నారు. ఈ మేరకు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావుకు తెలియజేసారు. మంగళవారం దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో నరసరావుపేట పట్టణంలో ఉన్న చంద్రబాబు నాయుడు కాలనీలో ఇద్దరు వేస్ట్ పిక్కర్స్ మూడు చక్రాల బళ్ళు వారి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. భవిష్యత్తులో మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించి ప్రభుత్వం కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్యను అందిస్తుందని, మీ పిల్లలు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలంటే ప్రభుత్వ పాఠశాలలకు మీ పిల్లలను పంపించాలని, మీ భావితరాలకు పునాదులు వేయడానికి తల్లిదండ్రులు పిల్లలకు సపోర్టుగా నిలవాలని, అంగనివాడి సెంటర్లో ఉన్నటువంటి సేవలు మీరు పొందాలని ఆ దిశగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుకోవాలని వారన్నారు. డి బి ఆర్ సి సంస్థ చేస్తున్న కార్యక్రమాలను కలెక్టర్, ఎస్పీ, డిఆర్ఓ, ఆర్ డి ఓ లు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ నరసరావుపేట సిటీ కోఆర్డినేటర్ తోకల సాంబయ్య, డిఆర్ఓ మురళి ఆర్డిఓ మాధవి లత మరియు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ వ్యాధి పట్ల బాలికలకు అవగాహన అవసరం : డాక్టర్ శారద



**తెనాలి, మేజర్ న్యూస్ :** క్యాన్సర్ వ్యాధి పట్ల పరిపూర్ణ అవగాహన అవసరమని డి శారద సర్వీస్ సొసైటీ నిర్వాహకులు డాక్టర్ శారద పేర్కొన్నారు. ప్రపంచ క్యాన్సర్ అవగాహన దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం స్థానిక కొత్తపేటలోని మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాలలో, డి 3 శారద సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో బాలికలకు క్యాన్సర్ వ్యాధి పట్ల అవగాహన సదస్సు నిర్వహించారు. స్కూల్ హెచ్ఎం,ఎస్ రాజ్యలక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన సదస్సులో డాక్టర్ శారద మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు ప్రధానంగా క్యాన్సర్ ఎన్ని విధాలుగా వస్తుంది, రాకుండా ఎలా నివారించుకోవాలో వివరించారు బ్రెస్ట్ క్యాన్సర్, గర్భాశయ కాన్సర్ లక్షణాలను తెలియజేశారు. గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ గురించి వివరించారు. లోపలి పొరలో క్యాన్సర్ వస్తే నివారణ చర్యలు అరుదుగా ఉన్నాయన్నారు. క్యాన్సర్ లక్షణాలు దరిచేరకుండా 9 నుండి 15 సంవత్సరాల లోపు బాలికలు హెచ్.పి.వి వ్యాక్సిన్ రెండు డోసులు తీసుకోవాలన్నారు. 40 సంవత్సరాల లోపు మహిళలు మూడు డోసులు తీసుకోవాలన్నారు. గర్భసంచి ఎలా ఉంటుందో డెమో ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో కనపర్తి బెన్హర్ అలపర్తి వెంకటేశ్వరరావు, బిటివిఎస్ నారాయణ, ఏవి ప్రసాద్, ఉపాధ్యాయినీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతు భూముల రీసర్వే ప్రారంభం - దుర్గి తహశీల్దార్



**దుర్గి , మేజర్ న్యూస్ :** ప్రభుత్వం ఆదేశాల మేరకు మండల పరిధిలోని రైతుల భూములను గ్రామ రికార్డుల ప్రకారం రీసర్వే చేసి వారి భూములను ఆన్ లైన్ చేసే ప్రక్రియను మండల తాశీల్దార్ ప్రవీణ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ మంగళవారం 25 ఎకరాల భూ ములను సర్వే చేసినట్లు తెలిపారు. అదేవిధంగా రెవెన్యూ సదస్సులలో దరఖాస్తు చేసుకున్న రైతులకు రీ సర్వే సమస్యలకు పరిష్కారం లభిస్తుందని అన్నారు. ప్రభుత్వం ఈ ప్రక్రియను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని రైతులకు మేలు చేకూరే విధంగా చర్యలు చేపట్టిందని తెలియజేశారు. కార్యక్రమంలో తహశ్శిల్దార్ ప్రవీణ్ కుమార్, గ్రామ సర్వే అధికారి, విఆర్ఓ, విఆర్ఎలు, రైతులు పాల్గొన్నారు.

## నూరు శాతం ఫలితాలు సాధించాలి : డీఈవో



**నూజెండ్ల మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పలు పాఠశాలలను జిల్లా విద్యాశాఖ అధికారిణి చంద్ర కళ తనిఖీ చేశారు. జడ్పీహెచ్ఎస్ ములకలూరు, జడ్పీహెచ్ఎస్ నూజండ్ల తో పాటు ఎంపీపీస్ ఉప్పలపాడు ను పాఠశాలలను సందర్శించారు. ఆయా పాఠశాలల్లోని సబ్జెక్టుల వారీగా విద్యార్థుల ప్రగతిని తెలుసుకునేందుకు విద్యార్థులను ప్రశ్నించారు. విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో 10వ తరగతి చాలా కీలకమని ప్రతి విద్యార్థి ఈ 40 రోజులు శ్రద్ధగా అంకితభావంతో చదివి మంచి ఫలితాలు సాధించి ,మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకుని రావాలని పిలుపు నిచ్చారు. అనంతరం ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించి ప్రతి విద్యార్థిని వ్యక్తిగత శ్రద్ధతో కృషి చేసి అత్యధిక మార్కులు సాధించే విధంగా చేయాలని ఆదేశించారు. అదేవిధంగా నూరు శాతం పదో తరగతి ఫలితాలు సాధించాలని డీ ఈ ఓ సూచించారు. మండల విద్యాశాఖ అధికారి నలబోలు రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చింతలపూడి శ్రీనివాసరావు పుట్టినరోజు వేడుకలు

**మాచవరం , మేజర్ న్యూస్ :** మాచవరం మేజర్ గ్రామ పంచాయతీలోని మాజీ సర్పంచ్ అంబటి నారాయణమ్మ వెంకయ్య స్వగృహంలో చింతలపూడి చారిటబుల్ ట్రస్ట్ అధినేత చింతలపూడి శ్రీనివాసరావు పుట్టినరోజు వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించుకున్నారు. మాచవరం సొసైటీ మాజీ పర్సన్ ఇంచార్జ్ అంబటి కోటయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మాచవరం మేజర్ గ్రామపంచాయతీ రాగిడి సర్పంచ్ నరేష్ మాట్లాడుతూ నిస్వార్థ సేవకుడు, ప్రజా నాయకుడు, పల్నాడు లోని ఆపదలో ఉన్న వారికి పిలిచిన వెంటనే సహాయం చేస్తే సహృదుడు అని ఆయన అన్నారు. అంబటి కోట మాట్లాడుతూ చింతలపూడి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పెళ్లి కానుక, రైతులను ఆదుకోవడం, ఆసుపత్రికి ఉచిత బస్సు సౌకర్యాలు, పల్నాడు ఆస్పటల్ ద్వారా పేదలకు సేవ చేయటం చింతలపూడి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ప్రజల మన్నన పొందుతున్న శీనన్నకు ఆయురారోగ్యాలు, మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గద్దం శ్రీను, షేక్ మాబు, బోనాల సైదయ్య, పి శ్రీనివాసరావు, పూర్ణచంద్రరావు, బాలయ్య, రఫీ, సుభాని, సైదయ్య, పచ్చిపాల అంజి తదితరులు పాల్గొన్నారు.



# ముగ్గురు ద్విచక్ర వాహన దొంగల అరెస్ట్




**మంగళగిరి, మేజర్ న్యూస్ :** మంగళగిరి, తాడేపల్లి, విజయవాడ ప్రాంతాల్లో ద్విచక్ర వాహన దొంగతనాలకు పాల్పడిన ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి రూ.16.95లక్షల విలువైన 17 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా అడిషనల్ ఎస్పీ ఏటీవీ రవికుమార్ తెలిపారు. మంగళవారం మంగళగిరి పట్టణ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన కేసు వివరాలను వెల్లడించారు. గుంటూరు నగరంలోని గుజ్జనగుండ్ల సెంటర్‌కు చెందిన నిసనం సతీష్, గౌస్య దంపతులతో పాటు గుంటూరు నగరంలోని స్వర్ణ భారతి నగర్‌కు చెందిన పేర్ల వినోద్ లు గత అయిదు నెలలుగా ద్విచక్ర వాహన చోరీలకు పాల్పడుతున్నారు. వరుస ద్విచక్ర వాహనాల చోరీ కేసుల దర్యాప్తులో భాగంగా జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ ఉత్తర్వులతో నార్త్ సబ్ డివిజన్ డిఎస్పి సిహెచ్ మురళీకృష్ణ పర్యవేక్షణలో పట్టణ సిఐడి వినోద్ కుమార్, ఎస్ఐ లు బి రవీంద్ర నాయక్, వి శ్రీహరిలతో పాటు పలువురు సిబ్బంది బృందాలుగా ఏర్పడి నిందితులకోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఈ నేపథ్యంలో మంగళవారం ఉదయం 10 గంటల సమయంలో మంగళగిరి – తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి కాజ టోల్ ప్లాజా సమీపంలో కాపు కాసి ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.16.95 లక్షల విలువైన 17 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకుని న్యాయస్థానంలో హాజరు పర్చనున్నట్లు ఏసీపీ రవికుమార్ తెలిపారు. ఈ సమావేశంలో నార్త్ సబ్ డివిజన్ డిఎస్పి సిహెచ్ మురళీకృష్ణ, పట్టణ సీఐ డి వినోద్ కుమార్, ఎస్ఐ బి రవీంద్ర నాయక్ పాల్గొన్నారు.

**గంజాయి విక్రయ దారులపై పీడీ యాక్ట్ నమోదు**

గంజాయి విక్రయదారులపై పీడీ యాక్ట్ నమోదు చేస్తామని ఏసీపీ ఏటీవీ రవికుమార్ తెలిపారు. మంగళవారం మంగళగిరి పట్టణ పోలీస్ స్టేషన్ కు విచ్చేసిన ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర

- **రూ.16.95లక్షల విలువైన 17 ద్విచక్ర వాహనాలు స్వాధీనం**
- **వివరాలను వెల్లడించిన ఏఎస్పీ ఏటీవీ రవికుమార్**

ప్రభుత్వం గంజాయి, మాదక ద్రవ్యాల పై ఉక్కు పాదం మోపేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. అందులో భాగంగా ఈగల్ టీం వ్యవస్థను తీసుకురావడం జరిగిందన్నారు. గంజాయి రవాణా, విక్రయాలపై దృష్టి సారించా మన్నారు. మంగళగిరి, తాడేపల్లిలో ఇప్పటికే అనేక కేసులు నమోదు చేసామని, గంజాయి అక్రమ రవాణాపై కఠిన చర్యలు చేపట్టినట్లు తెలిపారు. జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో మంగళగిరి , తాడేపల్లి ప్రాంతాల్లో కార్డెన్ సెర్చ్ నిర్వహించ నున్నట్లు తెలిపారు. ఇప్పటికే గంజాయి కేసుల్లో పలుమార్లు అరెస్ట్ చేసిన వారిపై పీడి యాక్ట్ కేసు నమోదుతో పాటు నగర బహిష్కరణకు కార్యాచరణ రూపొందిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు గంజాయి కి ఎక్కువగా బానిసలుగా మారుతున్నారని, స్కూల్స్, కాలేజీల్లో అవగాహనా సదస్సులు ఏర్పాటు చేసి మాదకద్రవ్యాలకు బానిసలు కాకుండా చేయటమే మా ప్రధాన లక్ష్యమని ఏసీపీ రవికుమార్ తెలిపారు.

## స్టేషన్ ఎస్ఐ వెంకటరవి పనితీరు బాగుంది : ఎస్‌పి ఎస్.సతీష్ కుమార్



**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** దుగ్గిరాల పోలీస్ స్టేషన్ లోరికార్డులను పరిశీలించి ఎస్ ఐ వెంకట రవి. పనితీరు బాగుందని జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ అన్నారు. దుగ్గిరాల పోలీస్ స్టేషన్ ను మంగళవారం జిల్లా ఎస్పీఎస్ సతీష్ కుమార్ సందర్శించి రికార్డులను పరిశీలించారు .దుగ్గిరాల మండలం లోని. ముఖ్యమైన గ్రామాలు, రౌడీషీట్స్, క్రైమ్‌కు సంబంధించిన వివరాలు తెలుసుకున్నారు. అదే విధంగా సీసీ కెమెరాలు ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. మండల పరిధిలోని ట్రాఫిక్‌కు గురవుతున్న రేవేంద్రపాడు పాడు వంతెన విషయాన్ని. కూడా అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని ప్రధాన కూడలిలో ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలు వివరాలను అడిగి తెలుసుకుని పనితీరు బాగుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ వెంట సిఐ యార్లగడ్డ శ్రీనివాసరావు, ఎస్సై ఎస్. వెంకట రవి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తూ గుండ్లకమ్మ వాగులో పడి మహిళ మృతి



**నూజండ్ల మేజర్ న్యూస్ :** మండలంలోని పాత నాగిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన మరియమ్మ అనే మహిళ గేదెలు తోలుకొని గుండ్లకమ్మ వాగు వద్దకు వెళ్లింది. గేదెలు గుండ్లకమ్మ దాటి అవతలి వడ్డుకు వెళ్లాయి. వాటిని తోలుకొని రావడానికి మహిళ గుండ్లకమ్మ వాగు లోకి దిగింది. వాగులో కొంత దూరం వెళ్లిన తర్వాత గతంలో వాగులో తీసిన గుంతల్లో పడి మహిళ మృతి చెందిందని గ్రామస్తులు తెలిపారు.

## లిఫ్ట్ ఇరిగేషన్‌కు ప్రతిపాదనలు

**పెదకాకాని మేజర్ న్యూస్ :** లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా మండల పరిధిలోని అనుమర్లపూడి, తంగళ్ళమూడి గ్రామాలకు పంటలకు నీటి సరఫరా చేయుటకు ప్రతిపాదనలు సిద్ధం చేయటానికి అధికారులు మంగళవారం విచ్చేశారు. ఎన్నికల సమయంలో మా పంటలకు నీరు అందడం లేదని పరిష్కరించాలని నరేంద్రకు గ్రామ ప్రజలు విన్నవించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మీ సమస్య పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారని, ఆ హామీని ఇప్పుడు నెరవేర్చే దానికి సంబంధిత అధికారులు పంపించి లిఫ్ట్ ఇరిగేషన్ సిద్ధం చేస్తున్నందుకు ఎమ్మెల్యే నరేంద్ర కుమార్ కి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఆయా గ్రామ రైతులు, మండల టిడిపి అధ్యక్షులు మురళీకృష్ణ, స్థానిక టిడిపి నాయకులు పాల్గొన్నారు.



# వీధి కుక్కల దాడిలో 15 గొర్రెలు మృతి



**నూజెండ్ల మేజర్ న్యూస్ :** మండలంలోని దాట్లవారిపాలెం గ్రామంలో వీధి కుక్కల దాడిలో 15 గొర్రెలు మృతి చెందాయి దాట్లవారిపాలెం గ్రామానికి చెందిన మోరబోయిన వీరయ్య రోజులాగే గొర్రెలను తన గొర్రెల మండి లో తొలి ఇంటికి వెళ్లి వచ్చేసరికి వీధి కుక్కలు దాటి చేసి 15 గొర్రెలు మృతి చెందటం తో పాటు మిగతా గొర్రెలు తీవ్రంగా గాయపడినట్లు రైతు తెలిపారు చనిపోయిన వాటి విలువ సుమారు రెండున్నర లక్షల రూపాయల వరకు ఉంటుందని ఆర్థికంగా నష్టపోయిన తమను ప్రభుత్వమే ఆదుకోవాలని కుక్కలను తమ ఊరినుండి అధికారులు తరిమివేసేలా చర్యలు తీసుకోవాలని రైతులు గ్రామస్తులు అధికారులను కోరారు.



# బైబిల్ మిషన్ స్త్రీల సభల కన్వీనర్ డా. జె. ప్రమీలా సెల్వరాజ్‌కు ఘన నివాళులు



**పెదకాకాని, మేజర్ న్యూస్ :** బైబిల్ మిషన్ స్త్రీల సభల కన్వీనర్, రెండో శనివారం ఉపవాస ప్రార్థన నిర్వాహకులు ఆత్మీయ తల్లి డా. జె. ప్రమీలా సెల్వరాజ్ గారి భూస్థాపన కార్యక్రమము దేవునికి మహిమార్థముగా జరిగింది. సోమవారం ఆమె మృతి చెందారు. దైవ యాజకులు, భక్తులు, అభిమానులు, కుటుంబ సభ్యులు సమక్షంలో మంగళవారం ఉదయం 10 గంటలకు కాకాని స్వస్థిశాలలో డా. జె. ప్రమీలా సెల్వరాజ్ భూస్థాపన కార్యక్రమం జరిగింది.

**7వ తేదీన జ్ఞాపకార్థ కూటము**

డా. జె. ప్రమీలా సెల్వరాజ్ జ్ఞాపకార్థ కూటము ఈనెల 7వ తేదీన శుక్రవారం ఉదయం 10 గంటలకు జరుగుతుందని బైబిల్ మిషన్ అధికారులు తెలిపారు. ప్రతి ఒక్కరు పాల్గొని దైవ ఆశీర్వాదాలు పొందాలని వారు సూచించారు.

**దైవభక్తి, క్రమశిక్షణ, ఆశీర్వాదాలకు మారుపేరు డా. జె. ప్రమీలా సెల్వరాజ్**

డా. జె. ప్రమీలా సెల్వరాజ్ భూస్థాపన ప్రార్థన కార్యక్రమంలో.. బైబిల్ మిషన్ వైస్ ప్రెసిడెంట్ రేవరెండ్ పి. జాన్ దేవదాసు సెక్రటరీ రేవరెండ్ కె. ప్రశాంత్ కుమార్ , జాయింట్ సెక్రటరీలు

**ఈనెల 7వ తేదీన జ్ఞాపకార్థ కూటము**

రేవరెండ్ డి. సుధాకర్ ,రేవరెండ్ జె. ఆగమన రావు , రేవరెండ్ ఎం. రవి,గవర్నింగ్ బాడీ సభ్యులు, యాజకులు, సేవకులు తదితరులు పాల్గొన్నారు.

**ప్రముఖుల నివాళులు**

మాజీ మంత్రివర్యులు, వేమూరు నియోజకవర్గ శాసనసభ్యులు నక్కా ఆనందబాబు, రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మద్దిరాల ఇమ్మానుయేలు తదితరులు డా. జె. ప్రమీలా సెల్వరాజ్ పార్థివ దేహానికి నివాళులర్పించారు. ఆమె కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# ఎపి అసెంబ్లీలోనూ ఎస్సీ వర్గీకణ బిల్లు ఆమోదించాలి : బిజెఆర్ కమిటీ



**తెనాలి, మేజర్ న్యూస్ :** తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ బిల్లుకు అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదించిన తీరుగానే, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా ఎస్సీ వర్గీకరణ బిల్లు విషయంలో మాదిగ సామాజిక వర్గం ఆశలను ఆకాంక్షలను నెరవేర్చే విధంగా ఆమోదం తెలపాలని బీజేఆర్ కమిటీ నాయకులు మేకల సురేష్ బాబు డిమాండ్ చేశారు. స్థానిక మారీస్ పేటలోని బీజేఆర్ కమిటీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సురేష్ బాబు మాట్లాడుతూ హైదరాబాదులో ఈనెల 7వ తేదీన నిర్వహించనున్న, లక్ష డబ్బులు, వేయిగొంతుకలు, కార్యక్రమంలో మాదిగ సామాజిక వర్గంలోని యావన్మంది పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఎమ్మార్పీఎస్ నాయకులు కొండముది బోసు బాబు మాట్లాడుతూ మాదిగల ఆత్మగౌరవాన్ని చాటుతూ నిర్వహించే లక్ష డబ్బులు వేయి గొంతుకలు కార్యక్రమంలో సంఘీయులు స్వచ్ఛందంగా తరలిరావాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం మాదిరిగా, ఎపి ప్రభుత్వం వర్గీకర బిల్లును ఏకగ్రీవ మద్దతు తెలపాలన్నారు. ఈ సందర్భంగా ప్రచార పోస్టర్లను ఆవిష్కరించి, హలో మాదిగ చలో హైదరాబాద్ అంటూ నినాదాలు చేశారు. ఈ సమావేశంలో బి జె ఆర్ కమిటీ కార్యదర్శి నలకుర్తి సద్గుణ రావు ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షులు అలపర్తి చిన్ని, పినపాటి వందన రాజు, బడుగు సురేష్, కటేవరకు శరత్, తెనాలి రాజేష్, కొత్తపల్లి చిరంజీవి, పి ఆదాం వివిధ విభాగాల సభ్యులు పాల్గొన్నారు.

# నేటి దినపత్రిక సూర్య డైరీలు ఆవిష్కరణ



**వినుకొండ మేజర్ న్యూస్ :** వినుకొండ నియోజకవర్గం లో నీటి దినపత్రిక సూర్య డైరీలను వినుకొండ మున్సిపల్ చైర్మన్ సుభాష్ చంద్రబోస్ వినుకొండ తహసిల్దార్ సురేష్ నాయక్ లు మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నేటి దినపత్రిక సూర్య పాత్రికేయులను, యాజమాన్యాన్ని అభినందించారు.



# క్యాన్సర్ పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి




- జిల్లా ఎస్పీ సతీష్ కుమార్
- మణిపాల్ ఆసుపత్రిలో క్యాన్సర్‌పై అవగాహనా కార్యక్రమం

**తాడేపల్లి, మేజర్ న్యూస్ :** క్యాన్సర్ మహమ్మారి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, ముందస్తు పరీక్షల ద్వారా క్యాన్సర్ నుంచి కాపాడుకోవచ్చునని జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ అన్నారు. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా మంగళవారం తాడేపల్లి మణిపాల్ ఆసుపత్రిలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సామాజిక బాధ్యతలో భాగంగా మణిపాల్ ఆసుపత్రి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు. క్యాన్సర్ అనేకమందిని ప్రభావితం చేస్తుందని, అయితే క్యాన్సర్ ను ముందస్తుగా గుర్తించడం, అవగాహన పెంపొందించడం ద్వారా ప్రాణాలను రక్షించవచ్చునన్నారు. క్యాన్సర్ మహమ్మారిని ఎదుర్కొనే పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన కోరారు. మణిపాల్ ఆసుపత్రి క్లస్టర్ డైరెక్టర్ డాక్టర్ సుధాకర్ కంటిపూడి మాట్లాడుతూ అవగాహన కార్యక్రమాల ద్వారా క్యాన్సర్ పరీక్షలు ఉచిత సంప్రదింపులు అందించడానికి తాము కట్టుబడి ఉన్నామన్నారు. అత్యాధునిక క్యాన్సర్ శిక్షణ అందించి రోగులకు ఉత్తమమైన సేవలు అందించడమే తమ లక్ష్యమని తెలిపారు. మణిపాల్ ఆసుపత్రి ఆంకాలజీ విభాగం డైరెక్టర్ డాక్టర్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ క్యాన్సర్ చికిత్స చాలా అభివృద్ధి చెందిందని, నేడు ఆధునిక పరీక్షలు, ప్రత్యేక థెరపీ లు, మెరుగైన చికిత్సా విధానాలు రోగులకు మంచి ఫలితాలను అందిస్తున్నాయని తెలిపారు. సీనియర్ సర్జికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ ధర్మేంద్ర మాట్లాడుతూ తొలి నెలలో క్యాన్సర్ని గుర్తిస్తే పూర్తిగా నయం చేయవచ్చునని, అందుకు స్క్రీనింగ్ పరీక్షలు ఎంతో అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో విజయవాడ పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖర్ బాబు, డాక్టర్ దినేష్ రెడ్డి, డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ శ్రీదివ్య తదితరులు పాల్గొన్నారు.





## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్య

అక్షరానికి నైతికతను అద్ది దేశవ్యాప్తంగా 23 ఎడిషన్లతో
సామాజిక న్యాయం వైపు మళ్ళించే యజ్ఞం "నేటి దినపత్రిక సూర్య" చేపట్టింది,
అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ యజ్ఞంలో
"నేటి దినపత్రిక సూర్య" అక్షర సైనికులను మరి కొంత మందిని
నియమించుకోవాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా పల్నాడు, గుంటూరు జిల్లాలలో
ఖాళీగా ఉన్న మండలాలకు విలేకరులకు నియమించుకోవదలిచాము. కావలెను.
ఆసక్తిగల వారు ఈ క్రింది మండలాలకు ఈ నెల 31వ తేదీలోగా ఇంటర్వ్యూకి
ఈ క్రింది అడ్రస్సులో సంప్రదించగలరు.

1.తాడికొండ, 2. తుళ్ళూరు, 3. మేడికొండూరు, 4. ఫిరంగిపురం,
5. ప్రత్తిపాడు, 6. పెదనందిపాడు, 7. కాకుమాను,
8.వట్టిచెరుకూరు, 9.అమరావతి, 10.గుంటూరు రూరల్,
11.గుంటూరు జిల్లాపరిషత్, 12. దాచేపల్లి,
13. బొల్లాపలి, 14. పెదకూరపాడు, 15. పొన్నూరు

పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777

జిల్లా ఇన్‌చార్జిలు : జి.శ్రీనివాసరావు సెల్ : 9959426987 ఆర్.డి.నాయక్ సెల్ : 8897455466
ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రాంతీయ కార్యాలయం, 9/1, అరండల్‌పేట, గుంటూరు.



## నేటి దినపత్రిక సూర్య కుటుంబ సభ్యులు

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

"నేటి దినపత్రి సూర్య" ను ఆదరిస్తున్న గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని విశేష పాఠకులు, అధికారులు, రాజకీయ నాయకులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం... ఏదైనా వార్తలు, ప్రకటనలు, యాడ్స్, క్లాసిఫైడ్స్, లీగల్ నోటీసులు ఇలాంటి ప్రకటనలను మా ఈ క్రింది పాత్రికేయులకు తెలియజేయగలరు. సరసమైన ధరలకు యాడ్స్ పబ్లిష్ చేయబడును. మా పత్రికలో పనిచేస్తున్న పాత్రికేయ బృందం.

| | |
|---|---|
| పి. బాలు (చిన కొండయ్య) బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777 | జి.శ్రీనివాసరావు గుంటూరు జిల్లా ఇన్‌చార్జి సెల్ : 9959426987 |
| ఆర్.ధావుర్య నాయక్ (సూర్య ఆర్.డి.) స్టాఫ్ రిపోర్టర్, గుంటూరు జిల్లా. సెల్ : 8897455466 | జి.హిరన్మాయి(కన్నల్) నరసరావుపేట ఆర్‌సి ఇన్‌చార్జి జిల్లా క్రైమ్ రిపోర్టర్ |

| | | | |
|---|---|---|---|
| శేషగిరి రాజు మాచర్ల ఆర్సీ ఇన్‌చార్జి సెల్ : 8341408201 | వై.ఏసుబాబు గురజాల ఆర్సీ ఇన్‌చార్జి సెల్ : 9701250872 | బి.పూర్ణచంద్రరావు సత్తెనపల్లి ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 9866246951 | చెవుల రంగారావు మెడికల్ రిపోర్టర్, గుంటూరు సెల్ : 9490544635 |
| యం.కృష్ణ మంగళగిరి ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 9393309149 | వి.రవికుమార్ తెనాలి ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 99083 38200 | డి. చైతన్య వినుకొండ ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 9381968453 | వి.లూథర్ నరసరావుపేట రిపోర్టర్ సెల్ : 7799382078 |
| జి.ఏలియా ముప్పాళ్ళ రిపోర్టర్ సెల్ : 9392231959 | బి.సాంబశివరావు రాజుపాలెం రిపోర్టర్ సెల్ : 9949382676 | రమేష్ దుగ్గిరాల రిపోర్టర్ సెల్ : 9866782780 | ఎస్.వెంకటేశ్వర్లు పెదకాకాని రిపోర్టర్ సెల్ : 9948175840 |
| కె.నాగరాజు రిపోర్టర్, గుంటూరు సెల్ : 7799881000 | డి.రమేష్ ఈపూరు రిపోర్టర్ సెల్ : 9110734898 | పి.లక్ష్మీనారాయణ నూజెండ్ల రిపోర్టర్ సెల్ : 9666474953 | ఎస్.కె. రవూఫ్ శావల్యాపురం రిపోర్టర్ సెల్ : 7989434737 |
| అక్కిరెడ్డి నరసరావుపేట మెడికల్ రిపోర్టర్ సెల్ : 9849134987 | బి.గురవయ్య వినుకొండ క్రైం రిపోర్టర్ సెల్ : 9908340426 | వి.లక్ష్మీనారాయణ రెంటచింతల రిపోర్టర్ సెల్ : 8500079075 | పి.వెంకటేశ్వర్లు దుర్గి రిపోర్టర్ సెల్ : 8185815858 |
| టి.శ్రీకాంత్ వెల్దుర్తి రిపోర్టర్ సెల్ : 9912818723 | పి.మణికంఠ మాచర్లటౌన్ రిపోర్టర్ సెల్ : 7013169885 | ఎస్.డి.మహబూబ్ మాచర్ల క్రైం రిపోర్టర్ సెల్ : 9989124898 | ఎం.కోటేశ్వరరావు మాచవరం రిపోర్టర్ సెల్: 6303775169 |
| డి.మల్లికార్జునరావు యడ్లపాడు రిపోర్టర్ సెల్ : 8309237441 | రమేష్ క్రోసూరు రిపోర్టర్ సెల్ : 9493148828 | ఎస్.విజయభాస్కర్ గుంటూరు రిపోర్టర్ సెల్ : 9440822538 | షేక్ నాగూర్ నకరికల్లు రిపోర్టర్ సెల్ : 98489 26300 |
| పి.ఆనంద్ వినుకొండ రూరల్ రిపోర్టర్ సెల్ : 8125125239 | నాగరాజు మంగళగిరి టౌన్ రిపోర్టర్ సెల్ : 9032258913 | రమేష్ నరసరావుపేట రూరల్ రిపోర్టర్ సెల్ : 7075942600 | "నేటి దినపత్రిక సూర్య" ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యాలయం. 9/1, అరండల్‌పేట, గుంటూరు. |